నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

దొంగతనం కేసులో వ్యక్తికి ఏడాది జైలు

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

దొంగతనం కేసులో అరెస్టైన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ దేవరకొండ అడిషనల్ జీఎస్‌సీఎం మంగళవారం తీర్పు వెల్లడించినట్లు గుడిపల్లి ఎస్సై నర్సింహులు తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జెల సుధాకర్ రెడ్డి ఇంట్లో ఈ సంవత్సరం జనవరిలో దొంగతనం జరిగింది. దీంతో గుడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేసుకొని దర్యాప్తు జరపగా, నిందితుడు గుంటూరు జిల్లా నర్సరావుపేట కు చెందిన కత్తి నాగేశ్వరరావు కుమారుడు కత్తి రవికుమార్ గా గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచారు. ఏడాది జైలు శిక్షతోపాటు రూ. 1000 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్ ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గా చలకాని మల్లయ్య

నవతెలంగాణ -శాలిగౌరారం



మండల కేంద్రంలో సోమవారం జరిగిన సీపీఐ(ఎం) 8 వ మండల మహా సభలో మండల కార్యదర్శి గా రెండవ సారి అంబారి పేట గ్రామానికి చెందిన చలకాని మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు గా మక్కా బుచ్చి రాములు ఎర్ర రమేష్, కారింగుల వెంకన్న సైదుల శీను, గుండాల సత్య నారాయణ తెలుకుంట్ల జగన్, దాసరి దేవచ్చితం, బట్ట రామచంద్ర్య, సిర్పంగి అంజి, దండ సోమిరెడ్డి ,షేక్ ఇస్మాయిల్ బట్ట అవనిజ, మరోజు సోమలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా కల్లూరి లింగయ్య డెంకాల లింగయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మండల కమిటీ సమావేశం లో మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై ఎప్పటికప్పుడు ప్రజలను ఉద్యమా ల వైపు మళ్లీస్తూ పోరాటాలు చేస్తామన్నారు. ధరణి సమస్యల పై, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, రేషన్ కార్డు ల కోసం పోరాటలు చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు.

సరైన తేమశాతమున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ- హాలియా



సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాలియా పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని ? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? కలెక్టర్ అడిగారు. ఈ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా పండుతుందని, డిసెంబర్ 15 నాటికీ కోతలు పూర్తవుతాయని, ప్రైవేటు మిల్లులకు కూడా రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తారని మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైతులు కలెక్టర్‌కు తెలిపారు. మహేంద్ర రకం ధాన్యం త్వరగా తేమ శాతం తగ్గడం లేదని, ధాన్యం ఉత్పత్తి తక్కువగా వస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మెన్ కలెక్టర్‌ను కోరారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న బీపీటీ, మహేంద్ర ,ఇతర అన్ని రకాల ధాన్యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు .అంతేకాక తేమ శాతాన్ని సైతం పరిశీలించారు.కాగా మార్కెట్ కు వచ్చిన ఎక్కువ శాతం ధాన్యం పూర్తి నాణ్యత ప్రమాణాలు లేకుండా రావడం గమనించి, చేత్తా, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంతమంది హమాలీలు ఉన్నారని? ఎన్ని లారీలు ఉన్నాయని ?అడిగి తెలుసుకోగా ,30 మంది హమాలీలు ఉన్నారని, అవసరం బట్టి లారీలను ఏర్పాటు చేస్తున్నామని కాంట్రాక్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చేవారం ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ,ఎక్కువ లారీలనుఏర్పాటు చేయాలని, అలాగే 60 మంది హమాలీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఆరవ వార్డు లో 95 గృహాలకు గాను, ఇప్పటివరకు 34 గృహాల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఎన్యుమరేటర్ కృష్ణవేణి జిల్లా కలెక్టర్ కు తెలుపగా , సర్వే తీరును పరిశీలించిన అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సర్వే బాగా చేస్తున్నారని అభినందించారు. అనంతరం ఆమె ఊట్కూరు గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు చేసి మిల్లులకు పంపించేందుకు బ్యాగులలో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని చెప్పారు. వాతావరణం వర్షం వచ్చే అవకాశం ఉన్నందున సరైన తేమతో వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం. దుర్గారెడ్డి ,ఎంపీడీవో సుజాత, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- దేవరకొండ



సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 8వ మండల మహాసభ సభలో మాట్లాడారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,కులగణన సర్వేలో ఎన్యుమరేటర్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గిస్తూ సంఖ్య పెంచాలన్నారు. ఒక ఎన్యుమరేటర్‌కు 175 ఇండ్లు ఇచ్చిన సమయంలో చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్, అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ,ఆర్పి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బందికి మాత్రమే డ్యూటీలు వేశారని, క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల సంఖ్య పెంచి ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి 30 నుండి 40 నిమిషాలు సమయం పడుతుందని, ప్రతిరోజు 10 కుటుంబాలు, సెలవు రోజుల్లో 20 కుటుంబాలు సర్వే చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశాలిస్తున్నారని కానీ ఇది క్షేత్రస్థాయిలో అమలు సాధ్యం కావడం లేదని అన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో ఒకరోజు సర్వేలో పాల్గొనక పోయిన షోకాజు నోటీసులు ఇస్తామని బెదిరిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేకు ప్రతి కుటుంబానికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తారో వెల్లడించాలని కోరారు. వ్యవసాయ పనుల సీజన్, పండుగలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా హై స్కూల్ టీచర్ల ను,కొద్ది మంది మాత్రమే ఆశ అంగన్వాడి వివో ఏ ఆర్పీలకు మాత్రమే డ్యూటీలు వేశారని మిగతా వారికి కూడా డ్యూటీలు వేసి ఎన్యూమనేటర్ల ను పెంచి ప్రతి ఒక్కరికి 100 ఇండ్లకు మాత్రమే సర్వే చేసే విధంగా సంఖ్యను పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు నల్లా వెంకటయ్య, బిజిలి లింగయ్య,యాదగిరి,నల్ల శ్రీను,బుడిగ వెంకటేష్,ఎం డి రహీమ్,పర్వత రెడ్డి, పాతబోయిన జ్యోతి, పద్మ,కళ్యాణి, భారతమ్మ మంజుల ,అలివేలు,సుకన్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



వీవోఏలకు ఇచ్చిన రూ. 20 వేల వేతన హామీని అమలు చేయాలి

వీవోఏల ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ -క్లాక్ టవర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వీవోఏలకు ఇచ్చిన రూ.20వేల వేతన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 48 గంటల కలెక్టరేట్ ధర్నాలో భాగంగా మంగళవారం రెండవ రోజు ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ త్రిపాఠి, డీఆర్‌డీఓ పీడీ శేఖర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకేపీ వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 20వేల వేతనం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్‌గా ఉన్నారని అందుకోసం వెంటనే వీవోఏ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి ఇవ్వవలసిన 3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వారిని సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య ,పొడిచేటి సులోచన మాట్లాడుతూ వీవోఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, సంబంధం లేని ఆన్లైన్ పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది వీవోఏ లకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జిల్లా లలిత, ఎం మంగమ్మ కె రేణుక, నగేష్,ఆర్ బాలకృష్ణ ,అహల్య, నాగమణి,పి పద్మావతి, సువర్ణ, వి పద్మ, సుమీల పుష్పలత, ఆర్.బి నాయక్ సైదులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

- విసునూరు దొరలపై తిరుగుబాటు చేసే చరిత్ర దొడ్డి కొమురయ్యది



నవతెలంగాణ -మునుగోడు

గ్రామాల్లో పెత్తందారుల ఆగడాలను అణిచివేసేందుకు విసునూరు దొరలు పెట్టే హింసలకు దొడ్డి కొమరయ్య తిరుగుబాటు చేసిన తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇన్‌చార్జి క్యామ మల్లేష్ , మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం చండూర్ రోడ్ లోని సత్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో అమరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలలో అడుగు పెట్టాలంటే సభలు పెడితే సరిపోదన్నారు. ఏకే 47 గన్ కంటే విలువైన 'ఓటు' అనే వజ్రాయుధాన్ని అమ్ముకొని చట్టసభలలో అడుగు ఎలా పెడతారని ప్రశ్నించారు. దొడ్డి కొమరయ్య చేసిన పోరాటాన్ని కులాలకు అంకితం చేయకుండా ఆయన ఆశయ సాధన కోసం కులమతాలకతీతంగా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్ల పెంపకదారుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, నాయకులు పాల్వాయి స్రవంతి , కోనపురి కవిత , కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గుండె వెంకటేశం , కందుల శ్యామ్, మందుల సత్యం , బండారి శంకర్ , బండారు శ్రీనివాస్ , మందుల పాండు , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి: ఆర్డీఓ శ్రీదేవి

నవతెలంగాణ - చండూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, మరియు ఇంటింటి కుల సర్వేపై ఆర్డీఓ శ్రీదేవి మంగళవారం చండూరు తహశీల్దార్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీదేవి మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా, నిబద్ధలతో నిర్వహించేలా చూడాలని అధికారులతో అన్నారు.మండలంలో సర్వే నతనడకగ కొనసాగుతుందని,సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సర్వేను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పేర్కొన్నారు. అదే విధంగా సర్వేకు ప్రజలు పనులకు వెళ్లకముందే ఇండ్ల వద్దకు పోవాలని సూచించారు. రివ్యూ సమావేశంలో తహశీల్దార్ దశరథ, ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంఈఓ సుధాకర్రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నిర్మలాదేవి,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ- చిట్యాల



మండలంలోని వట్టిమర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను మంగళవారం నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి పరిశీలించారు. సిబ్బంది పూర్తి చేసిన వర్క్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే లో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట తహసిల్దార్ కృష్ణ నాయక్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

- ఎస్పీ శరత్‌చంద్రపవార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన



చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో పలు రైస్ మిల్లులను సందర్శించి రైతులతో మాట్లాడారు. మిల్లు వద్దకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లు కొనుగోలు చేయాలని సూచించారు. ఏరోజుకారోజు వచ్చిన దానిని కొనుగోలు చేయాలని రైతులకు నిరీక్షణ చేపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు విషయంలో రైతులను మోసం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని కోరారు. స్థానిక ఎంవీఆర్ కన్వెన్షన్ లో జరిగిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకోవాలని కోరారు. రక్తదానం ఎంతో గొప్పదని చెప్పారు. ఆయన వెంట డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐ వీరాబాబు, ఎస్ఐ కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సాగర్లో వైల్డ్ లైఫ్ మానిటరింగ్ పై శిక్షణ

నవతెలంగాణ -నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ అటవీ డివిజన్ పరిధిలోని సిబ్బందికి మంగళవారం నాడు స్థానిక అటవీశాఖ కార్యాలయంలో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ ఆధ్వర్యంలో వైల్డ్ లైఫ్ మానిటరింగ్ పై శిక్షణను నిర్వహించారు . నాగార్జునసాగర్ అటవీ డివిజన్ పరిధిలోని కంబాలపల్లి, దేవరకొండ మరియు నాగార్జునసాగర్ రేంజ్ లకు సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ బెంగళూరు ఆధ్వర్యంలో లా ఎన్ఫోర్స్మెంట్ మరియు వైల్డ్ లైఫ్ మానిటరింగ్ పైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ శిక్షణ లో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ లాయర్ తిరుపతి అమెండ్మెంట్ చట్టం 2023 ప్రకారం ఏ విధంగా వైల్డ్ లైఫ్ కేసులను ఛేదించాలి అని వివరించారు. 1972 వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ చట్టంలో వచ్చిన మార్పులను ఈ 2023 చట్టం ప్రకారం ఏ విధంగా కేసులు బుక్ చేయాలి అని తెలియజేశారు .ఈ శిక్షణా కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సంగీత ,దేవరకొండ, కంబాలపల్లి, నాగార్జునసాగర్ రేంజ్ అధికారులు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు మరియు బేస్ క్యాంప్ వాచర్లు ,. సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ అధికారులు తిరుపతి, బెంజమిన్ , బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెయింట్ జాన్స్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ -మిర్యాలగూడ



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెయింట్ జాన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి మైత్రి ఎంపికై రెండో స్థానంలో నిలిచినట్లు పాఠశాల చైర్మెన్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి (ఎస్ జి ఎఫ్) అథ్లెటిక్స్ సెలక్షన్ మంగళవారం నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా తమ పాఠశాల విద్యార్థులను శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన మైత్రిని ఆయనతోపాటు పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష ఉపాధ్యాయులు అభినందించారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

నవతెలంగాణ -నకిరేకల్



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తహసిల్దార్ ఎస్.కె జమీరుద్దీన్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని వల్లభాపురం, ఒగోడు, టేకులగూడెం ప్రాంతాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం సన్నధాన్యానికి బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది, కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

2లక్షలా50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- మద్దతు ధరకు కొనకుంటే రైస్ మిల్లుల పై చర్యలు
- పలు రైస్ మిల్లులను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 2 లక్షలా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి తెలిపారు. మంగళవారం సబ్ కలెక్టర్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణ అమిత్ మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ని రకాల కు మద్దతు ధర ఇవ్వాల్సిందేనని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది పెట్టిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వనిచో ఆయా రైస్ మిల్లులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ హుజూర్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన రైతులు మిర్యాలగూడలో ధాన్యం విక్రయించేందుకు వచ్చే వారికి టోకెన్లను ఆయా మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పొందాలన్నారు. ప్రతిరోజు 3 వేల ట్రాక్టర్ల ధాన్యం కొనుగోలు కెపాసిటీ రైస్ మిల్లుల వద్ద ఉందని, అందుకనుగుణంగా 1200 ట్రాక్టర్ల ధాన్యంటోకెన్లను హుజూర్‌గర్, కోదాడ తదితర ప్రాంతాలకు కేటాయించడం జరిగిందన్నారు.మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,320 తక్కువ కాకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ప్రతిరోజు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీలు చేసి మద్దతు ధర విషయంలో రైతుల ద్వారా తెలుసుకుంటామన్నారు. అంతకు ముందు మండలంలోని యాద్గార్ పల్లి పరిధిలోని వాగ్దేవి, వైష్ణవి, సూర్య, తదితర మిల్లులను తనిఖీ చేశానని రైతుల ద్వారా ధాన్యం రేటు విషయంలో తెలుసుకోగా ధాన్యానికి మద్దతు ధర లభించినట్లు ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసిన ప్రతిరోజు పూర్తి వివరాలతో రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలన్నారు. రైతులు మిల్లుల వద్ద ధాన్యానికి లభించిన రేటు నచ్చితేనే అమ్మాలని లేనిచో నాణ్యత ప్రమాణాలతో పిపిసి కొనుగోలు కేంద్రాలకు వెళ్లి మద్దతు ధర తో పాటు కింటాకు రూ 500 బోనస్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలి

- ఎన్యుమరేటర్ల సంఖ్య పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -క్లాక్‌టవర్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,కుల గణన సర్వేలో ఎన్యుమరేటర్ల కు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గిస్తూ సంఖ్య పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యతో కలిసి మాట్లాడుతూ ఒక ఎన్యుమరేటర్‌కు 175 ఇండ్లు ఇచ్చిన సమయంలో చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్ ,అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ,ఆర్పి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బందికి మాత్రమే డ్యూటీలు వేశారన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల సంఖ్య పెంచి ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఇంటికి 30 నుండి 40 నిమిషాలు సమయం పడుతుందని, ప్రతిరోజు 10 కుటుంబాలు, సెలవు రోజుల్లో 20 కుటుంబాలు సర్వే చేయాలని ఒత్తిడికి గురి చేయడం సరికాదని అన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశాలిస్తున్నారని కానీ ఇది క్షేత్రస్థాయిలో అమలు సాధ్యం కావడం లేదన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో ఒకరోజు సర్వేలో పాల్గొనక పోయిన షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేకు ప్రతి కుటుంబానికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తారో వెల్లడించాలని కోరారు. సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కొందరు వివరాలు చెప్పుకోవడానికి నిరాకరిస్తున్నారని, మరికొందరు ఎన్యుమరేటర్లను అవమానిస్తున్నారని తెలిపారు. మరోవైపు కొందరు నేతలు సర్వేకు వచ్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ హామీలపై నిలదీయాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనుల సీజన్, పండుగలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా హైస్కూల్ టీచర్ల ను,కొద్ది మంది మాత్రమే ఆశ అంగన్వాడి, వివో ఏ ఆర్పీలకు మాత్రమే డ్యూటీలు వేశారని మిగతా వారికి కూడా డ్యూటీలు వేసి ఎన్యుమరేటర్లను పెంచి ప్రతి ఒక్కరికి 100 ఇండ్లకు మాత్రమే సర్వే చేసే విధంగా సంఖ్యను పెంచి,ఒత్తిడి తగ్గించాలని కోరారు.

పత్తి మిల్లు వద్ద రైతుల ఆందోళన

నవతెలంగాణ-మర్రిగూడ



పత్తి కొనుగోలు చేయలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆగ్రో పత్తి మిల్లు వద్ద రైతులు మంగళవారం రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలిపి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పత్తి కొనుగోలు చేపట్టకుండా సీసీఐ అధికారులు మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నారని వారు వాపోయారు.దళారుల పత్తిని త్వరగా కొంటూ రైతుల పత్తి కొనుగోలులో జాప్యం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక్క సీసీఐ కేంద్రంలో 1200 నుండి 1500 క్వింటాల వరకే పత్తి కొనుగోలు చేపట్టాలనే నిబంధనలతో రైతులు సీసీఐ కేంద్రాల వద్ద రోజుల తరబడి పడి కాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.షరతులు లేకుండా కొనుగోలు చేపట్టాలని సీసీఐ అధికారులను రైతులు నిలదీశారు.ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.రైతులు సాయంత్రం వరకు ఆందోళన కార్యక్రమం చేపట్టడంతో రోడ్డుపై భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయాయి,పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీఐ అధికారులతో యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో రైతులు ఆందోళన విరమించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యా యని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన సీఐటీయూ, ఐఎన్‌టియుసి, టీఆర్ఎస్ కె.వి సంఘాల రైస్ మిల్లు డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరలను అదుపు చేయవలసిన బిజెపి ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పచ్చిపాల ఉపేందర్ ,చింతకాయల రాము ,మేళ్లచెరువు ముక్కంటి, జానయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఇంటికి వచ్చే వారికి సరైన సమాచారం ఇచ్చి సర్వే విజయవంతానికి ప్రజలను సహకరించాలని కమిషనర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం పట్టణంలో పలు వార్డులో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు ఆధార్, రేషన్ కార్డ్, పట్టాదార్ పాస్ బుక్ నెంబర్లు చూపించి తదుపరి జవాబు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎవరు ఎటువంటి జిరాక్స్ కాపీలు ఇవ్వనవసరం లేదన్నారు. వారు అడిగిన సమాచారం తెలియజేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. సర్వేలో భాగంగా ఇంటి ముందు స్టిక్కర్ వేయకుంటే లేదా స్టిక్కర్ వేసే సమయంలో అందుబాటులో లేకుంటే వార్డ్ ఆఫీసర్‌కు తెలియజేస్తే వారు ఎంటర్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ సత్య రావు, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు. రాజు గౌస్ ఉద్దీన్ మనోజ్ ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



తుంగతుర్తి..

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-తుంగతుర్తి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని అన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని అన్నారు .ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. అనంతరం వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ మేరకు విద్యార్థుల చేతిరాత సరిగా లేకపోవడంపై తెలుగు టీచర్ ను హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్ చేసే విధంగా చూడాలని ఆదేశించారు .అదేవిధంగా గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, ఎంపీడీవో శేషు కుమార్,తాసిల్దార్ దయానందం, ఏపీఎం రాంబాబు, సీసీ గడ్డం యాదగిరి తో పాటు ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్..

నూతనకల్:

ధాన్యపు కొనుగోలును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గోదాంలో నిల్వ ఉన్న గిన్ని బ్యాగులను పరిశీలించారు. మండలంతో పాటు ఆత్మకూర్, మద్దిరాల అర్వపల్లి తుంగతుర్తి మండలాల కొనుగోలు కేంద్రాలకు సరిపడు గిన్నె బ్యాగులు ఉన్నాయా అని అంచనా వేశారు. ఈ గోదాం నుండి అన్ని ప్రాంతాలకు సరఫరా అవ్వలున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. లారీల సప్లైలో కానీ గిన్నె బ్యాగుల సమస్యలు కానీ ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసి మిల్లర్లకు వెంటనే ట్యాబులో ఎంటర్ ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా నిర్వహణ కొనసాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్ పీడీ అప్పారావు తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఉన్నారు.

మద్దిరాల:

మండలంలోని రెడ్డిగూడెం లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు రకం వరి ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు ప్రారంభించామని ,సన్నారకం ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు.అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఆయన వెంట తహశీల్దార్ అమీన్ సింగ్,యంపిడి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



మద్దిరాలలో..

లంచం తీసుకున్న జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్



- అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా ల్యాండ్ సర్వే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ వై వెంకట్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని కోదాడ డివిజన్ శ్రీరంగాపురం గ్రామనికి చెందిన రైతు దొంగరి వెంకటేశ్వర్లు నుండి భూమి సర్వే చేయుటకు రూ.10వేలు లంచం తీసుకున్నట్లు రైతు ఫిర్యాదు మేరకు విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అధికారులు సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందేలా చూడాలి

- ఆర్డీవో వేణుమాధవ్



నవతెలంగాణ-నూతనకల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు అందేలా సూచే బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందని లబ్ధిదారులకు చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో వేణుమాధవ్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సేర్ప్ ఈజీఎస్ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చెయ్యబోయే పనులను రైతులకు వివరించాలని ప్రజలకు ఉపయోగపడే పనుల ద్వారా కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు ఉపాధి హామీ నిధులతో. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, పశువుల కొట్టం, పౌల్ట్రీ షెడ్, తదితర కార్యక్రమాలను సమన్వయంతో లబ్ధిదారులను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం పలు ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిడి అప్పారావు ఎంపీడీవో సునీత, ఏపీవో శ్రీరాములు ఏపీఎం సీసీలు ముత్తయ్య సరస్వతి పాల్గొన్నారు.

అధికారుల వాహనాలపై దాడి పట్ల నిరసన



నవతెలంగాణ-నేరేడుచర్ల

కలెక్టర్, రెవెన్యూ అధికారుల వాహనాలపై దాడికి నిరసన తెలియజేస్తూ రెవెన్యూ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనారు. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు వెళ్లిన కలెక్టర్ మరియు అధికారుల వాహనాలపై రాళ్లతో కర్రలతో దాడి చేసి కాడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డిని తీవ్రంగా గాయపరిచినందుకు నిరసనగా నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది నలబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తహసీల్దార్ సురగి సైదులు గౌడ్ డిప్యూటీ తహసీల్దార్ మౌనిక సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ ఆర్ఐ చిలక రాజు నరసయ్య జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి మృతి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్



వెంకట్ రెడ్డి మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మృతి చెందడంతో ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి మాట్లాడారు. నివాళు లర్పించిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రాజారావు, మహమ్మద్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ప్రకాష్



నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) మండల మహాసభల్లో మూడవసారి మండల కార్యదర్శిగా కందగట్ల అనంత ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ విస్తరణకు, బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, మండల కమిటీ కి హాజరైన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు మండల కమిటీ సభ్యులుగా పగడాల మట్టేష్, మాతంగి ఏసురత్నం, గుర్రం ధన మూర్తి, ఎర్రడ్ల మల్లారెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు,దొంగల వెంకటయ్య, వడ్డే సైదయ్య, ఆర్లపూడి వీరభద్రం, నన్నె పంగ రమేష్, దిద్దకుంట్ల సృజనలు మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన పత్తేపురం పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వంగూరి దామోదర్ వారి కుటుంబానికి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు రూ.5వేలను మంగళవారం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వంగూరు దామోదర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ ఎన్ఎస్‌యుఐ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ పత్తేపురం రాఖీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య, సుధాకర్, శ్రీను, శోభన్ బాబు, సతీష్, గోపి, వెంకన్న పాల్గొన్నారు.

రైతులను దోచుకుంటున్న మిల్లర్లు



నవతెలంగాణ-మునగాల

వరి పంటలను రైస్ మిల్లర్లు దళారీ వ్యాపారులు సిండికేట్ అయి రై తులను దోచుకుంటున్నారని బీఆర్ఎస్ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంటలకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా వెంటనే అందించాలని సూచించారు. సరైన సమయంలో బోనస్ అందని కారణం గానే రైతులు ప్రయివేటు వ్యాపారుస్తులను ఆశ్రయిస్తున్నా రని తెలిపారు.గత రెండు మూడు రోజులుగా ధాన్యం ధరలు తగ్గ టంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు మద్దతు ధరలు అందించే విధం గా అధికారులు చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు.

ధాన్యం కోనుగోలు కేంద్రంలో రైతు మృతి



నవతెలంగాణ-మునగాల

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై రైతు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయి గ్రామానికి చెందిన చిర్రా సైదులు(50) ట్రాక్టర్‌లో వడ్లు లోడ్ చేసుకొని దొడ్డు రకం దాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్ళాడు. ట్రాక్టర్‌లోని ధాన్యం అన్ లోడ్ చేసేందుకు హైడ్రాలిక్‌ను పైకి లేపాడు. దీంతో పైన వున్న విద్యుత్ తీగలు ట్రాక్టర్‌కు తగలటంతో ఆయన మృతి చెందారు. తాడువాయి పీఏసీఎస్ ఆధ్వర్యంలో కలకోవ రోడ్డు ప్రైవేట్ ఇండస్ట్రీలో దొడ్డురకం దాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

రోజురోజుకు తగ్గుతున్న ధాన్యం ధరలు

నవతెలంగాణ-మునగాల

రోజురోజుకి ధాన్యం ధరలు తగ్గుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతుల అవసరాలను ఇబ్బందులను ఆసరాగా చేసుకుని దళారి వ్యాపారులు రైతన్నలను దోచుకుంటున్నారు. వరి ధాన్యం కొనుగోలు లో వ్యాపారులంతా సిండికేటయి ధరలు తగ్గిస్తున్నారని పలువురు రైతులు మొత్తుకుంటున్నారు. గత వారం పది రోజుల క్రితం సన్నరకం పచ్చి ధాన్యానికి క్వింటాల్‌కు 23నుంచి 24 వందల వరకు ధర పలికింది. అది రాను రాను గడిచిన నాల్గు ఐదు రోజులుగా 21వందలు, 2వేలకు ధర పడిపోవటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధాన్యంలో అనేక రకాల పేచీలు పెట్టి వడ్ల రేటును తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో వివిధ రకాల షర తులు విధించటంతో రైతాంగం ప్రయివేటు వ్యాపారులను ఆశ్ర యిస్తున్నారు. ఇదే అదునుగా ధరలను తగ్గిస్తూ రైతులు నెత్తిన చేతులు పెడుతున్నారు. చేసేదేమి

- ఇదే అదునుగా రైతులను దోచుకుంటున్న దళారులు

లేక రైతులు చేతి కొచ్చిన పంటల ను ఆరు మూడు అమ్ముకోవాల్సి వస్తుంది. తీరా పంటలు నూర్పిడి అయ్యే సమయంలో రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. పండి పంటలను నిల్వ చేసుకునే వెసులు బాటు లేక కల్లాల్లోనే పం టలను నిలువునా అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించినా రైతులకు నమ్మటం లేదు. బోనస్ వస్తుందో రాదోనని అ నుమాన పడుతున్నారు.దీంతో ప్రయివేటు వ్యాపారులను ఆశ్ర యించి పంటలను అమ్ముకుంటు న్నారు.అకాల వర్షాలు ఎమైనా కురిస్తే ధరలు మరింతగా తగ్గ తాయోమోనని ఆందోళన చెందు తున్నారు.ధాన్యానికి కనీస మద్ద తు ధరలు అందించే విధంగా ప్ర భుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

- జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రవంతి



నవతెలంగాణ-తిరుమలగిరి

సమాజంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించాలంటే విద్యార్థులు చదువుతోపాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం మానసిక వైద్యురాలు శ్రవంతి అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండలంలోని మోడల్ స్కూల్ (అనంతారం)లో ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానసిక అవగాహనా కార్యక్రమంలో వైద్యురాలు స్రవంతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి వంద మందిలో 70 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లకు బానిసలై సమస్యలకు గురవుతున్నారని వివరించారు. 12 ఏళ్ల నుంచి 20 సంవత్సరాలు లోపు యువత హార్మోన్ల ప్రభావాలతో ఒత్తిడి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆడపిల్లలు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒత్తిడిని తట్టుకునే శక్తి ఉంటుందని, వాటికి గురికాకుండా మసులుకోవాలన్నారు. దేశ ప్రగతికి ఈనాటి విద్యార్థులే, యువతే మూల స్తంభాలని క్రమశిక్షణ ఏకాగ్రత క్యారెక్టర్, కాండక్ట్, కమ్యూనికేషన్ వంటి అంశాలపై నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. త్వరలోనే వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావద్దని, మత్తుకు అలవాటయితే జీవితం దుర్భరం అవుతుందని, సకాలంలో నిద్రపోవాలని, వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.

చెరువు నీరు వృథాగా బయటకు..

- పొలాలు కోయకముందే తూముల ద్వారా నీటిని వదిలిన గుర్తు తెలియని దుండగులు
- పొలాలు ఎలా కోయడమని రైతుల ఆందోళన



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో పొలాలు కోయకముందే కొందరు గుర్తుతెలియని దుండగులు చెరువు తూముల ద్వారా నీటిని వదిలారు. రానున్న వేసవి దృష్టా భూగర్భజలాలు అడుగంటుతున్న తరుణంలో నీటిని వృథాగా విడిచిపెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కోతకొచ్చిన పొలాల్లో నీరు చేరడంతో కోయడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెరువులో చేపలు పట్టేందుకు నీటిని తొలగిస్తుండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులకుపైగా నీటిని వదలడంతో చెరువులో నీటి నిల్వ సగానికి తగ్గిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

పొలాలు ఎలా కోయాలి ?

ప్రస్తుతం చెరువు కింద దాదాపు 160 ఎకరాలు పొలాలు కోత దశలో ఉన్నాయి. రేపో మాపో కొద్దామని అనుకున్న రైతుల ఆశలు నీటిని విడుదల చేయడంతో ఆడియాసలయ్యాయి. వరికోత మిషన్ వాళ్ళు నీళ్లలో ఉన్న పొలాలను చూసి మిషన్ అందులోకి వెళ్తే బయటకు రాదని భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



150 ఎకరాల విస్తీర్ణంలో ఊర చెరువు

ఊర చెరువు సుమారు 150ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండగా, ఎఫ్‌టీఎల్ కింద మరో 35 ఎకరాలపైనే చెరువు విస్తరించి ఉంది. ఇదిలా ఉండగా కొంతమంది నాయకులు చెరువు శిఖాన్ని దర్జాగా కబ్జా చేశారు. ఇదిలా ఉండగా చెరువు శిఖాన్ని కబ్జా చేసిన నాయకులు చేపల వ్యాపారుల అండదండలతో చెరువు నీటిని తొలగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా ఇటీవల చిన్న నీటి పారుదల శాఖ పరిధిలోకి వెళ్ళింది. దాంతో పాటు మత్స్యకార్మిక శాఖకు బాధ్యతలు అప్పగించడంతో చెరువు గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. కొన్ని రోజులుగా చెరువులో నీరు తొలగిస్తుండగా నీరంతా వృథాగా పోతోంది. గ్రామంలో 6 వేల జనాభా ఉండగా ప్రతి ఏడాది వేసవిలో నీటి అవసరాలకు ఊరచెరువు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలాంటి నీరు వృథాగా పోతున్నా అధికార యంత్రాంగానికి అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. చందుపట్లతో పాటు భీమ్లా తండా, పిల్లల జగ్గు తండా, జయరాం గుడి తండా, మొగ్గయగూడెం, హలవత్ తండా గ్రామాలకు ఈ చెరువు నిండితే పంట పొలాలు పండించే వీలు ఉంటుంది. బోర్లు, బావులల్లో నీరు పుష్కళంగా ఉంటాయి.

చెరువు నీటిని వృథా చేయవద్దు: అనంతుల నగేష్- రైతు

ప్రతి ఏటా చెరువు నీరు వేసవి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. నీటివృథాను అధికారులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు చెరువు తూము తీయవద్దని పలుమార్లు హెచ్చరించినా తూములు తీసి నీటిని బయటకు వదులుతున్నారు.

తూములు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలి: శ్రీనివాస్-రైతు

చెరువు తూములు తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. గతంలో తూములు తీస్తే గ్రామ సర్పంచ్, సిబ్బంది, గ్రామస్తులతో కలిసి పకడ్బందీగా పుడ్చాము. ఇప్పుడు పొలాలు కోయకముందే తూము ఎందుకు తీశారో అర్థం కావడం లేదు. అధికారులు స్పందించి మరోసారి తూము తీయకుండా చర్యలు తీసుకోవాలి.

తూములు మూపిస్తాం: ఇరిగేషన్ డీఈ శ్రీనివాస రావు

చందుపట్లలో ఊర చెరువు తూముల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారనే సమాచారం మాకు తెలిసింది. మా శాఖకు చెందిన అధికారులను పంపించి గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులతో తూమును మూపిస్తాం.

కుక్కల దాడితో 20 మూగజీవాలు మృతి



నవతెలంగాణ-చింతలపాలెం

గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 20 మూగజీవాలు మృతి చెందిన ఘటన మండలంలోని పులిచింతల ప్రాజెక్ట్ కాలనీలో రాత్రి సమయంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆనంగి వెంకయ్య దొడ్లో ఉన్న 40 గొర్రెలపై రాత్రి కుక్కలు దాడి చేయడం వలన 10 గొర్రెలు గాయపడగా, 5 గొర్రెలు, 10 గొర్రె పిల్లలు చనిపోవడం జరిగింది. తెల్లవారిన తర్వాత యజమాని దొడ్లోకివెళ్ళి చూడగా, చనిపోయిన గొర్రెలను చూసి దుఃఖానికి గురైనారు. యజమాని మాట్లాడుతూ తాను రోజూ గొర్రెలు కాసుకుంటు జీవనం సాగిస్తున్నారని, తనకి 40 గొర్రెలు ఉన్నాయని, అందులో 20 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతు, ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరాడు.

కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పాల్వాయి నాగరాజుకు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ సూచించారు మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలో మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి నాగరాజు నూతనంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంపెల్లి మల్లారెడ్డి కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు కోదాడ విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో ఉన్న తేజ విద్యాలయ పాఠశాల చిన్నారులు ముగ్గురు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పుస్తెల రమాదేవి సోమిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో అథ్లెటిక్ పోటీలు సూర్యాపేట లోని యస్ వి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. బి జయంత్ రెడ్డి - షాట్ పుట్, యం లీష్మంత్ రెడ్డి -200 మీటర్ల పరుగు, వై రణదీప్ - 800 మీటర్ల పరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. చిన్నారులను వ్యాయామ ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్ అభినందించారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శిగా ఎంపికైన ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డిని మంగళవారం వైఎస్‌ఆర్సిపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్సిపి జిల్లా నాయకులు సుతారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీపీఐ(ఎం)లో సామాన్య కార్యకర్త నుండి పట్టణ కార్యదర్శిగా ఎంపికయ్యారని వెంకటరెడ్డిని అభినందించారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా పోరాటాలు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు రేపాకుల మురళి పాల్గొన్నారు.

29న సీపీఐ(ఎం) బహిరంగ సభ

- జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ పిలుపు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా ఈనెల 29న స్థానిక గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవిందు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీతారాంపురంలోని ఎర్రజెండాల దగ్గర జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో వేలాది మందితో బహిరంగసభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సూర్యాపేట వన్‌టౌన్ నుండి వందలాది మందిని సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. 12 సంవత్సరాల తరువాత సూర్యాపేట పట్టణంలో పార్టీ జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నారని వివరించారు. నవంబర్30, డిసెంబర్1 తేదీలలో 500 మంది ప్రతినిధులతో సుమంగళి ఫంక్షన్ హాల్‌లో మహాసభలు జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభల విజయవంతానికై ప్రజలంతా హార్దికంగా, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వన్‌టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, వట్టె ఎర్రయ్య, అర్వపల్లి లింగయ్య, పిల్లల సతీష్, కప్పల సత్యం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల పీఏసీఎస్ పాలకవర్గం రద్దు

● డీసీఓ శ్రీధర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చందుపట్ల సంబంధించి ఆర్థిక లావాదేవీల విషయంలో సరైన నిబంధనలు పాటించకపోవడంతో డైరెక్టర్ అండ్ రిజిస్టర్ కో ఆపరేటివ్ సొసైట్స్ ఆ పాలకవర్గాన్ని రద్దు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ శ్రీధర్ తెలిపారు. పాలకవర్గం రద్దు కావడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్‌చార్జిగా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కే.వెంకట్‌రెడ్డి నియమితుల య్యారు.కాగా ఆయన మంగళవారం బాధ్యతలను స్వీకరించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని పెద్ద పర్వతాపురం గ్రామంలోని శ్రీ సాయి విద్యాధామం ఉచిత ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మహిళల ఆరోగ్యం,పరిశుభ్రత అనే అంశంపై కార్యక్రమం నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు పండ్లు ఆశ్రమ వాసులకు మధ్యాహ్న భోజన అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ రామానంద ప్రభూజీ మాట్లాడుతూ సమాజ చింతన కలిగిన విద్యార్థులు మరింత సేవలో ముందుకెళ్లాలని వారిని ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ అధ్యాపకులు ఓడయ్యా, మధుసూదన్‌రావు ఆశ్రమ ఇన్‌చార్జి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ జి.చంద్రారెడ్డి, పాఠశాల సిబ్బంది, ఆశ్రమవాసులు పాల్గొన్నారు.



డిసెంబర్14న ప్రతి ఇంటా.. ఎర్ర జెండా

● నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటికి సీపీఐ (ఎం)

● డిసెంబర్ 8, 9 తేదీల్లో బైక్ ర్యాలీలు, 10, 11న జీపు జాత ప్రచారం, 14న ప్రతి ఇంట.. ఎర్ర జెండా, 15న 10వేల మందితో బహిరంగ సభ ,16 ,17 తేదీల్లో 310 మంది డెలిగేట్స్‌తో మహాసభ.

● సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి /భువనగిరి

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో. సమకాలీన రాజకీయ సంకల్పంతో అమరుల త్యాగాల ను స్మరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభ లు డిసెంబర్ 15 ,16 ,17 తేదీల్లో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్ తెలిపారు. పార్టీ మూడో మహాసభ లు విజయంతో చేసేందుకుగాను . మంగళవారం భువనగిరి పట్టణంలో గల సుందరయ్య భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) మహాసభలు శాస్త్రీయ దృక్పథంతో, సంస్కృతిక, విద్యా వైజ్ఞానిక అంశాలు ప్రతిబింబించే విధంగా గత మూడు సంవత్సరాల పోరాట పటిమను తెలియపరుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా, పార్టీని బలోపేతం చేస్తూ సీపీఐ(ఎం) మహాసభలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటికి సీపీఐ (ఎం)

యాదాద్రి భువనగిరి జిల్లా పోరాట వీరుల స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గ్రామ గ్రామాన ఎర్రజెండా ఔనత్యాన్ని తెలియపరిచే విధంగా సిపిఐఎం కుటుంబాలు, సానుభూతిపరులు, మేధావులు, ప్రజాసంఘాలను కలుపుకొని ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా. నవంబర్ 15 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇంటింటికి సీపీఐ (ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సక్రమంగా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు, చిన్న నీటి ప్రాజెక్టులు ఇప్పటివరకు పూర్తికాలేదు, ఒకవైపు మూసి మరోవైపు పరిశ్రమల కాలుష్యం జిల్లాను పట్టిపీడిస్తోంది, మెరుగైన విద్యా వైద్యం అందడం లేదు, పనిచేసే కార్మికులకు కనీస వేతనం రావడం లేదు. చేతివృత్తుదారులు వ్యవసాయ కూలీలు రైతులు అనేక రకాల ఇబ్బందులతో జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15, 16,17 తేదీలలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు సీపీఐ(ఎం) నాయకత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలకు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి, ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ, ప్రజల వద్దకే నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు శ్రీకారం చుట్టడం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలు మేధావులు పెద్దలు కార్మికులు ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ఇంటింటికి సిపిఎం ను ఆదరించాలని వారు తెలిపారు.



8 ,9 తేదీల్లో బైక్ ర్యాలీలు

ప్రజా సమస్యల పరిష్కార దిశగా సీపీఐ(ఎం) పోరాటపటిమను ప్రతిబింబం చేసే విధంగా ఆ పార్టీ జరిగే మహాసభల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసేందుకు జిల్లాల్లో ఉన్న 17 మండలాల్లో ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులతో 8 ,9 తేదీల్లో బైక్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు చెప్పారు .

10, 11న జీపు జాతా ప్రచారం

అదేవిధంగా ప్రజల ఓట్లతో గెలిచిన పాలకులు ప్రజాప్రయోజనాన్ని పక్కకు పెట్టి పరిపాలిస్తున్నారని ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై కనీసం చిత్తశుద్ధి లేకుండా పరిపాలన సాగిస్తుందని. అనేక రూపాలలో ప్రజల మీద పరోక్ష దాడిని చేస్తుందని, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసే కుట్ర బిజెపి చేస్తుందని ప్రజల్లో చైతన్య నింపే విధంగా జరగనున్న మహాసభల విజయవంతం కోసం 10, 11న జీపు జాత ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు.

14న ప్రతి ఇంట.. ఎర్ర జెండా..

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎర్రజెండా పోరాటాలు, అమరవీరుల త్యాగాలు, స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 14 న ప్రతి ఇంట.. ఎర్ర జెండా.. కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

15న 10 వేల మందితో సీపీఐ(ఎం) బహిరంగ సభ

యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలను పురస్కరించుకుని డిసెంబర్ 15న 10,000 మందితో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చారిత్రాత్మకంగా నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ మహాసభలకు 500 మంది యువతి యువకులచే రెడ్ షర్ట్ వాలంటీర్ల ప్రదర్శన ఉంటుందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

16 ,17 తేదీల్లో 310 మంది డెలిగేట్స్‌తో మహాసభ

సీపీఐ(ఎం) మూడో జిల్లా మహాసభల్లో 16 ,17 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ శ్రేణులు 310 మంది డెలిగేట్స్ తో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేస్తూ డెలిగేట్స్ తో సమావేశం జరుగుతుందని ఆయన ప్రకటించారు ఈ సమావేశంలో ఆయనతోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, బబ్బురు పోశెట్టి, ఎం కృష్ణ, ఇక్బాల్, యాదిరెడ్డి, క్రిష్టారెడ్డి, ఎండి పాషా, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శ్రీశైలం, పి జంహాగీర్, సత్యనారాయణ, కె వెంకటేష్, ముత్యాలు, రాజు, శివ పాల్గొన్నారు.

బండిరాజుల శంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగంలో సేవలందిస్తున్న, బండిరాజుల శంకర్‌ను తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంస్థ, మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ రాష్ట్ర అవార్డు వచ్చిన సందర్భంగా శాలువాతో మంగళ వారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ బాంబేరవి,ఎండి సలీం, మంగ వెంకటేష్ ,మంచన మల్లేశం,నమిలే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ ప్రభాకర్ వైద్య సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

అర్పిత నర్సింగ్‌హోం నిర్వాహకులు డాక్టర్ ప్రభాకర్ వైద్య సేవలు ప్రశంసనీయమని అఖిలపక్ష కమిటీ సభ్యులు తె లి పా ర ు. ఆ లే ర ు మండలకేంద్రంలో అర్పిత నర్సింగ్ హోమ్ వద్ద , వైద్యరంగంలో సేవలం దిస్తున్న డాక్టర్ ప్రభాకర్ కి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా, అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, ఐలీ సత్తయ్య,చెక్క వెంకటేష్ ,మంగ నరసింహులు ,కెమెడీ ఉప్పలయ్య ,ఎండి సలీం, ఎండి జైనద్దీన్,బాంబే రవి ,మంగ వెంకటేష్, మంచన మల్లేశం, నమిలే అంజిబాబు పాల్గొన్నారు.



నేడు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి తిరు కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్‌రెడ్డి తెలిపారు.మంగళవారం ఆలయంలో ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంబారాధన, చతుస్థానార్చన, నిత్యహోమాలు, పూర్ణాహుతి,స్వామి వారికి నవకలశ స్నపనం,బలిహరణం, నివేదన, తీర్థప్రసాద గోష్టి మొదలగు పూజా కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు, ధర్మకర్తలు,అర్చకులు ,సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాందాపురంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మాం దాపురం గ్రామంలో సోమవారం రాత్రి విజిలెన్స్ అధికారులు రెండు షాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా పెట్రోల్ డీజిల్ అమ్ముతున్న రెండు షాపులపై దాడులు నిర్వహించారు.వారి వద్ద నుంచి సుమారు 250 లీటర్ల పెట్రోల్ డీజిల్ ను స్వాధీనం చేసుకొని వారి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐగౌస్ భాషా తెలిపారు. ఈ తనిఖీలలో సివిల్ సప్లై డీటీ బాలమణి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కులగణన సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. ఆలేరు పురపాలక సంఘంలో మంగళ వారం శివాలయం వద్ద కుల గణన, ఇంటింటి సర్వేను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ బి నెంబర్ 48ల వివరాలు అడిగి ఎలా చేస్తున్నారని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ కే.లక్ష్మి,మేనేజర్ శారదా,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మద్యం విక్రయ అక్రమ దుకాణాలను తొలగించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామాలలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం విక్రయ దుకాణాలను తొలగించాలని బీజేపీ మండలఅధ్యక్షుడు పూజారి కుమారస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఎక్సైజ్ ,ప్రొహిబిషన్ కార్యాలయంలో సీఐ దీపికకు అక్రమ మద్యం దుకా ణాలను తొలగించాలని కోరుతూ వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అనుమతులు లేని మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు. పోలీసు అధికారులు చూసి కూడా చూడనట్లుగా వెళు న్నారని, దీంతో ప్రజలు మద్యానికి బానిసై వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన, మండల ఉపాధ్యక్షుడు మాసపేట రాజు, కంటి రవి, ఓబీసీ మండల కార్యదర్శి అంకంరాజు,శక్తి కేంద్రం ఇన్‌చార్జి వడ్డేపల్లి కిషన్ పాల్గొన్నారు.



రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలి

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-చౌటుప్పల్

రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు.. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగకుండా చేసుకున్న దరఖాస్తుల మేరకు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ధరణి, కులధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటి పత్రాలను ప్రజలకు సత్వరమే అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ఉండరాదని, సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణకేంద్రంలోని సెరి కల్చర్ రూర్బన్ సిల్క్ రీలింగ్ యూనిట్‌ను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డును సందర్శించి, ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, పొరపాట్లకు తావు లేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. మండలపరిధిలోని జైకేసారంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ధాన్యం కొనుగోలు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సంక్లిష్ట వెన్నెముక కణితి విజయవంతంగా తొలగింపు

నవతెలంగాణ-భువనగిరి

యశోధ హాస్పిటల్స్‌లో సాంకేతికతలో ముందుండి, అత్యాధునిక న్యూరో-మానిటరింగ్ సాంకేతికత సాయంతో వెన్నెముక డి5-డి6-డి7 స్థాయిలో ఉన్న సంక్లిష్ట కణితిని వి జ య ‌ ం వ ం త ‌ ం గా తొలగించడంలో సఫలమ య్యామని డాక్టర్ కేఎస్ కిరణ్. తెలిపారు. మంగళవారం భువనగిరి సంకల్ప హోటల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కల్లెం ఆండాల్(65) మూడు సార్లు మునుపు ఆపరేషన్ చేయించు కున్నప్పటికీ, తీవ్రమైన పరేస్తేసియా (చర్మంలో జల్లుమనడం) నడవడంలో ఇబ్బందులతో మూడు సంవత్సరాలుగా బాధపడుతూ ఉన్నారన్నారు.ఇంతకుముందు పూర్తి కణితి తొలగించడానికి విఫలమైన నేపథ్యంలో, మా వైద్య బృందం ఈ సవాలును స్వీకరించి ఆమెకు పరిష్కారం అందించారన్నారు.ఆపరేషన్ సమయంలో న్యూరో-మానిటరింగ్ సాంకేతికత సాయంతో కణితిని జాగ్రత్తగా విడదీశామన్నారు.వెన్నెముకకు అతుక్కుని ఉన్నందున ఈ ప్రక్రియ ఎంతో జాగ్రత్తగా సాగించాల్సి వచ్చిందన్నారు. డెంటేట్ లిగమెంట్ వద్ద సున్నితంగా కుట్లు వేసి కణితిని కత్తిరించడం జరిగిందన్నారు. మొత్తం ప్రక్రియలో న్యూరో-మానిటరింగ్ ఉపయోగించి ఎటుఆండాల్రాల నష్టం లేకుండా కణితిని పూర్తిగా తొలగించా మన్నారు.ఈ విజయవంతమైన సర్జరీ ద్వారా ఆండాల్ కి ఎట్టకేలకు ఉపశమనం లభించిందన్నారు. కటింగ్ ఎడ్జ్ సాంకేతికతతో, విశేష నైపుణ్యం కలిగిన మా వైద్య బృందం ఈ విప్లవాత్మక చికిత్సను అందించ గలగడం యశోధ హాస్పిటల్స్ కట్టుబాటు, సేవానిబద్ధతకు సాక్ష్యమని పేర్కొన్నారు.





ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు.మంగళవారం ఆలేరు మండలకేంద్రంలో వ్యవసాయ మార్కెట్ వద్ద ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని, మండలంలోని కొల్లూరు గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులందరూ ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మకం జరిపి మద్దతు ధర పొందాలన్నారు.రైతులు పండించిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తేమ శాతం చూడాలన్నారు, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తేవాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులోకి తరలించేలా చూసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, అగ్రికల్చర్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-చౌటుప్పల్

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కొల్లగొడుతుందని ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎమ్‌డి.యూసుఫ్, ఎస్.బాలరాజులు విమర్శించారు. మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో ఆ సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధానకార్యదర్శి ఎమ్‌డి.ఇమ్రాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యూసుఫ్ జెండావిష్కరించారు.అనంతరం శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. 1920లో ఆవిర్భవించిన ఎఐటీయుసీ స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరగని పాత్ర పోషించి ందన్నారు. పోరాటాలతో హక్కులు సాధించిన ఘనత ఏఐటీయుసీ దేనన్నారు. ఎన్‌డీఏ పాలనలో కార్మికుల హక్కులు హరించ బడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నాయకులు ఎస్.నర్సింహ, యానాల దామోదర్‌రెడ్డి, కుర్మిద్ద శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య చెక్క వెంకటేశం, పల్లె శేఖర్‌రెడ్డి,దుబ్బాక భాస్కర్, పోలేపాక యాదయ్య, వెంకటేశ్, పిల్లి శంకర్, నర్సింహ, మత్స్యగిరి, రాములు, మోహన్‌రెడ్డి, శంకరయ్య రహమాన్, వెంకటేశ్, సుధాకర్, నరేశ్, సైదులు,భిక్షపతి, అంజయ్య పాల్గొన్నారు.



సీఎస్ఆర్ నిధులతో ఆరో ప్లాంట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని జై కేసారం గ్రామంలో ఎస్సీ కాలనీలో దివ్యశ్రీ యజమాన్యం సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన రూ.11,75,000 నిధులతో ఆరో ప్లాంట్ భవన నిర్మాణానికి మంగళవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆరో ప్లాంట్ లేకపోవడంతో అక్కడి గ్రామస్తులు దివిస్ యజమాన్యాన్ని ఆశ్రయి ంచడంతో వెంటనే స్పందించి ఆరోప్లాంట్, భవన నిర్మాణం కావాల్సిన నిధులను సమకూర్చారు. దివిస్ యజమాన్యం సామాజిక బాధ్యతగా అభివృద్ధి చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందుల శ్రీశైలం,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, గ్రామపెద్దలు,దివిస్ సీఎస్ఆర్ అధికారులు బి.గోపి,జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వికారాబాద్ కలెక్టర్‌పై దాడి పట్ల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వికారాబాద్ కలెక్టర్‌పై సోమవారం జరిపిన ఆందోళనాకారుల దాడిని నిరసిస్తూ మంగళవారం ఆలేరు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలసమస్యల పరిష్కారం కోసం, ఉన్నతాధి కారులు, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేస్తున్న ప్పటికీ, ఇలాంటి దుస్సం ఘటనలు జరగడం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ :వికారాబాద్ జిల్లా కలెక్టర్ , రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన దాడినీ నిరసిస్తూ కలెక్టరేట్‌లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీజీఓ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జగన్మోహన్‌ప్రసాద్ మాట్లాడుతూ ఈ దాడిని హేయమైన చర్యగా పరిగణిస్తూ, దాడి జరిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీకాంత్, కలెక్టరు కార్యాలయ పర్యవేక్షకులు రామారావు, సైదులు, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి, శ్యామేల్,బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్‌కుమార్, ఐసిడిఎస్ పర్యవేక్షకులు సోమేష్ , ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.


ఆలేరులో..


భువనగిరిలో...

రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని కోరారు.

గర్భకోశవ్యాధుల చికిత్సా శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని నాగినేని పల్లి గ్రామంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. అనంతరం 44 దూడలకు నట్టల నివారణా మందులు పంపిణీ చేశారు. గేదెలకు, ఆవులకు, పరీక్ష చేసి చికిత్స అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సునీత, చంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, సూపర్వైజర్ గిరిబాబు, జమారుద్దీన్, గోపాల్, సురేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



బాలసదనం సంఘటనలో కలెక్టర్ తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాకేంద్రంలోని బాలసదనంలో ఈనెల 14 న జరిగిన సంఘటనను వారంరోజుల పాటు దాచి పెట్టిన అధికారులపై కలెక్టర్ హనుమంతరావు తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామని, జిల్లా బాలలందరి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎండి. ఇంతియాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాల సదనం లో ఈనెల 14న జరిగిన సంఘటనను ఈనెల 20 వరకు, వారంరోజుల పాటు దాచి పెట్టిన డీసీపీఓ (అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) సైదులును, బాలసదనం సూపరింటెండెంట్ (అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) లలిత లను విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అలాగే జిల్లా బాలల సంరక్షణ కమిటీ (సీ డబ్ల్యూ సి) చైర్మెన్, సభ్యులు బాలసదనం సంఘటనపై సకాలంలో తగిన విధంగా స్పందించకపోవడంతో సంబంధిత శాఖా కమిషనర్‌కు లేఖ రాయడం, బాల సదనంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ రెగ్యులర్ ఉద్యోగి మహాలక్ష్మిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారికి లేఖ రాయడం చాలా హర్షించదగ్గవిషయమని వారన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ఎలాంటి భంగం కలిగినా, బాలలపై దాడులకు పాల్పడినా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు.

వరిధాన్యం కొనుగోలుకేంద్రం పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని చందుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ జెడ్పీటీసీ సూబ్బురు బీరు మల్లయ్య, సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ కంచి మల్లయ్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గాలం కష్టం చేసిన రైతుకు ఈరోజు బుక్కెడు బువ్వ తినే భాగ్యం నోచ్చుకోకపోవడం పోవడం దురదృష్టకర మన్నారు. రైతు భరోసా పేరు మీద రూ.15 వేలను చెల్లించాలని , ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, రైతులు పాల్గొన్నారు.



యువజన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఈనెల 10,11వ తేదీలలో వలిగొండలో జరిగిన యాదాద్రిభువనగిరి జిల్లా డీవైఎఫ్ఐ ద్వితీయ మహాసభలలో చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన పల్లె మధు కృష్ణను ఏకగ్రీవంగా నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.వలిగొండ పట్టణంలో నిర్వహించిన ద్వితీయ యాదాద్రి భువనగిరి జిల్లా డీవైఎఫ్ఐ మహాసభలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పల్లె మధుకృష్ణ మంగళవారం మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కోసం మహాసభలలో కార్యచరణ రూపొందించామని తెలిపారు.జిల్లాలో డీవైఎఫ్ఐ యువజన ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించామని తెలిపారు.జిల్లాలో స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేకపోతే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు.విద్యార్థి యువజన సమస్యలపై సుదీర్ఘకాలంగా ఉద్యమాలలో పాల్గొన్నానని చెప్పారు.ఆ కృషిని యువజన సంఘం గుర్తించి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిందన్నారు.యువజన సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

కలెక్టర్ పై దాడికి రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయడాన్ని మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం రెవిన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు టీ. రామకృష్ణ, సత్యనారాయణ, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు సైదానాయక్, మృదుల, అనిత, సంధ్య, తిరుమలేష్, బాషా, కళ్యాణ్, సైదులు, ఆపరేటర్లు సత్య అశోక్ లున్నారు.

రానున్న రోజులు కమ్యూనిస్టులవే

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనిస్టులకు మంచి రోజులు వస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్రాంపల్లిలో కామ్రేడ్ రాచమళ్ళ రామచంద్రం ప్రాంగణంలో, కామ్రేడ్ పామనగుళ్ళ జయమ్మ, కామ్రేడ్ ఆవుల జంగమ్మ ల నగర్ లో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు.కే ంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడమే కాకుండా ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రధాన మంత్రిగా 80 దేశాలు పర్యటించి,రూ.6 వేల కోట్ల ఖర్చు చేశారు. కానీ నిధులు తీసుకురావటంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ అహంకారంతో ప్రజలకు దూరం అయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ మతం, గుడి పేరుతో రాజకీయ లబ్దిపొందేందుకు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను దేశ వ్యాప్తంగా జరిగే ఆందోళన ఫలితంగా రద్దు చేసినా , పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో శ్రద్ధ లేదని అన్నారు.మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి ఆవిష్కరించారు.కత్తుల లింగుస్వామి,జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు పామను గుళ్ళ అచ్చాలు,మెట్టు నర్సింహా, కల్లూరి కుమారస్వామి,నెలికంటి నర్సింహా, మెట్టు పరమేష్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, యం డి జహంగీర్, కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, నారాయణ రెడ్డి, మేడి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతుల పై అవగాహన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

భారతీయ వరి పరిశోదన సంస్థ రాజేంద్ర నగర్ హైదారాబాద్, ఎస్‌బి ఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ , సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి అక్కినే పల్లి గ్రామ రైతు వేదిక లో మంగళవారం రైతులకు , సమగ్ర సస్య రక్షణ, యాజమాన్య పద్ధతుల పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడి తొ వరి సాగు చేసే విధానాలైన నేరుగా విత్తే విధానం, డ్రం సీడర్ విధానం , పురుగులు ,కీటకాలు, తెగుళ్ళ నియంత్రణ, ఎరువుల యాజ మాన్యం, నీటి యాజమాన్యం, భూసార పరీక్ష, డ్రోన్ వాడకం యాంత్రీకరణ, నుతన వంగ డాలు, సేంద్రియ పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేయాల్సిన పనులు మొదలగు అంశాలపైన శాస్త్రవేత్తలు డా ఎస్.వి. సాయి ప్రసాద్ వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రశావణ్ కుమార్ , అదనపు సంచాలకులు జానిమియ మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు, వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరుగుట వల్లన వరి వ్యవసాయము గిట్టుబాటుకాక, వ్యవసాయ ఖర్చును తగ్గించుటకు రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ జిల్లా లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెళ్ళి రత్నాకర్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల పొందే ప్రయోజనాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డా. భస్వరాజ్ మండల వ్యవసాయాధికారి గౌతమ్ , విస్తరణ అధికారి , యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ , సీతారాం రెడ్డి, రాజు యాదవ్ , సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



హార్వెస్టింగ్ వారంలో ఒకట్రెండు రోజులు ఆపాలి

● సబ్ కలెక్టర్‌కు మిల్లర్లు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల మిల్లులకు సన్న ధాన్యం (ట్రాక్టర్లు అధికంగా రావడం వల్ల దిగుమతి చేసుకోని డై చేయడానికి వీలులేనంత ధాన్యం వస్తుందని ఆ ధాన్యం డ్రై కాకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున వారానికి ఒకరోజు లేదా రెండు రోజులు హార్వెస్టింగ్‌కు సెలవు ఇప్పించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల నుంచి సన్న ధాన్యం మిల్లులకు అధికంగా వస్తున్నప్పటికీ దిగుమతి చేసుకుంటున్నామని, ప్రస్తుతం మిల్లుల్లో రైస్ మిల్లుల్లో ఉన్న సైలోలు పూర్తిగా పచ్చి బియ్యంతో నిండాయన్నారు. అవి అలాగే ఖాళీ కాకుండా ఉంటే పూర్తిగా డిస్ కలర్, డ్యామేజీ వచ్చి బియ్యం పనికి రాకుండా అయి మిల్లర్లు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు. మిల్లర్ల ఇబ్బందులను గుర్తించి సైలోల ధాన్యం ఖాళీ చేసి తిరిగి నింపడానికి ఒకట్రెండు రోజుల సమయం పడుతుందని, ఆ సమయంలో రైతులు ధాన్యం తీసుకొచ్చినట్లయితే దిగుమతి చేసుకోక రైతుల నుంచి వివాదాలు వచ్చే అవకాశం ఉందన్నారు. హార్వెస్టింగ్ వారానికి ఒక రోజు లేదా రెండు రోజులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లు నష్టపోకుండా చూడాలని కోరారు.



ప్రభుత్వ అధికారులపై దాడి దురదృష్టకరం

● భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో కలెక్టర్‌పై జరిగిన దాడి దురదృష్టకరమని మహారాష్ట్ర ఎలక్షన్ ప్రచారంలో చంద్రాపూర్ లోక్సభ ఇన్చార్జి భువనగిరి ఎంపీ చామల్ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో కలెక్టర్లు ఆర్డీవోలు రెవెన్యూ అధికారులు తెలంగాణలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో కార్యక్రమాల కోసం గ్రామాలకు వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేవారన్నారు. కానీ నిన్న జరిగిన సంఘటన చాలా దారుణం ప్రజాస్వామ్యంలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్‌పై దాడి చేయడం అనేది చూస్తుంటే ఈ ప్రజాస్వామ్యం ఎటువైపు వెళుతుందని ఆలోచించాలన్నారు. 10 ఏళ్ల పాలన అధికారం పోయినా తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగానైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను అడ్డుకోవాలని చేస్తున్న ప్రయత్నం మనకు క్లియర్ గా కనిపిస్తుందన్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం అక్కడ ప్రజాభిప్రాయ సేకరణని ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను తీసుకుంటున్న సమయంలో దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. ఏదైనా సమస్య ఉంటే సమస్యపై చర్చ చేయాలి కానీ నిన్న మనం చూసినట్టయితే ఆ దాడిని ప్రోత్సహించిన వాళ్లు అందరు బీఆర్ఎస్ కార్యకర్తలని గమనించా మన్నారు.బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితులలో వాళ్ల పదేండ్ల పాలనలో దోచుకున్నదే కాక ఈ 10 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఎట్టి పరిస్థితులలో అడ్డుకోవాలని ప్రభుత్వం చేపట్టిన ఒక్క కార్యక్రమం కూడా సక్రమంగా జరగకూడదన్నారు. కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి ప్రకంపనలు సృష్టిస్తానని పిచ్చి మాటలు మాట్లాడుతూ ఇక్కడ కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇలా కార్యక్రమాలను అడ్డుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే సమస్య లేదని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనం మెనూ రేటును పెంచాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ రేటు ను పెంచాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాల నిర్వహించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకపోవడం దారుణం అన్నారు. ప్రైమరీ విద్యార్థులకు 4.97 పైసలతో, 6,7,8 తరగతుల విద్యార్థులకు 7.45 పైసలతో, 9,10 తరగతుల విద్యార్థులకు 9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖైదీలకు 87 రూపాయలతో మూడు పూటల భోజనం అందిస్తున్నారని, కానీ దేశ భవిష్యత్తులో ఉపయోగపడే విద్యార్థులకు పది రూపాయల లోపు మధ్యాహ్న భోజనం పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ రమేష్ డివిజన్ అధ్యక్షుడు జగన్ టౌన్ కార్యదర్శి న్యూమన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయకులు దత్తు, అఖిల్, బన్నీ రమేష్, గణేష్, ప్రసన్న, కవిత, కావ్య ,నవ్య, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

హనుమాన్ పేట షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏకాదశి రోజున సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే శ్రీ సత్యనారాయణ స్వామివారి పూజా కార్యక్రమాలను భక్తులచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సామూహిక వ్రతానికి దంపతులు..భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, గంధం సైదులు, పద్మ, శోభారాణి, కిరణ్, ధనలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



పాఠశాల స్థలంలో గుడారాలు వేసుకున్న యాచకులు

● అపరిశుభ్రంగా మారిన పాఠశాల పరిసరాలు

● విద్యార్థుల చదువుకు అంతరాయం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో యాచకులు గుడారాలు వేసుకుని పాఠశాలను మొత్తం అపరిశుభ్రంగా తయారు చేస్తూ విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నా పట్టించుకునే అధికారులే లేకుండా పోయారు. యాదవులకు కథలు చెబుతూ వారి వద్ద యాచించే పొడపోతుల వాళ్ల గత నెల రోజుల క్రితం చిట్టెంపహాడ్ ప్రాథమిక పాఠశాల స్థలంలో గుడారాలు నిర్మించుకొని 30 నుంచి 40 మంది నివాసం ఉంటున్నారు. వారు నిత్యం అక్కడే కాల కృత్యాలు తీర్చుకుంటూ పాఠశాల పరిసరాలను మొత్తం అపరిశుభ్రంగా మార్చడంతో రోడ్ల వెంట, పాఠశాల చుట్టుపక్కల దుర్గంధం వెదజల్లుతున్నది. ప్రతిరోజు వారు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి తిరిగి పాఠశాల సమయానికి వారి గుడారాలకు చేరుకొని మొబైల్ ఫోన్లలో వారు చెప్పే కథలు, పాటలు పెద్ద శబ్దాలతో పెట్టి వింటూ ఉండడంతో పాఠశాలలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తెలియజేశారు. నెల రోజులుగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుంటే అక్రమంగా పాఠశాల స్థలంలో గుడారాలు నిర్మించుకున్న వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించకుండా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో గ్రామపంచాయతీ, విద్యాశాఖ అధికారుల పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల వాతావరణం మొత్తం పాడు చేస్తున్నారు: కె విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు



దసరా సెలవుల అనంతరం మేము పాఠశాలకు వచ్చేవరకు పాఠశాల స్థలాన్ని కొంతమంది గుడారాలు వేసుకొని నివాసం ఉంటున్నారు. ఇక్కడ ఎందుకు వేశారు అని అడిగితే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ స్థలం మాది గుడారాలు వేసుకోమని చెప్పడంతో వేసుకున్నామని అన్నారని అన్నారు. పాఠశాలలో రాత్రివేళ వీరంతా నిద్రిస్తూ బీడీలు, సిగరెట్లు తాగి పడేయడం, గుట్కాలు నమిలి ఉమ్మి వేయడం చేస్తున్నారు. ఇక్కడే చిన్నపిల్లలు మలవిసర్జన చేయడంతో వాసన తట్టుకోలేక పోతన్నాము. పెద్ద సౌండ్ పెట్టి పాటలు పెడుతూ ఉండడంతో విద్యార్థులు చదువుకోలేకపోతున్నారు. మహిళా టీచర్లు ఉన్నారని కనీస విజ్ఞత లేకుండా పాఠశాల వాటర్ ట్యాంక్ వద్ద పురుషులు వచ్చి బహిరంగగా బట్టలు విడిచి స్నానాలు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శికి చెప్పినప్పటికీ వారిని ఖాళీ చేయించే చర్యలు ఇప్పటికీ చేపట్టలేదు. అధికారులు ఇప్పటికైనా వారిని పాఠశాల స్థలం నుంచి ఖాళీ చేయించి విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడాలని కోరుతున్నాం.

ఆందోళన చెందొద్దు.. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-రామన్నపేట



రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని, ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని పీఏసీఎస్ ఛైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్ తెలిపారు. మంగళవారం మండలంలోని పల్లివాడ, ఇంద్రపాలనగరం, సిరిపురం గ్రామాలలో ఉన్న పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలను వేగవంతం చేస్తున్నామని, రైతులు నిబంధనలు కనుగుణంగా తీమశాతం ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. సన్న ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.

రాహుల్, ప్రియాంకగాంధీ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన యరుకల విజయలక్ష్మి సంతోష్ గౌడ్‌ని రాహుల్ ప్రియాంక గాంధీ సేన ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పండిట్ జగదీశ్వర్మ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చిందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుతున్నాయని తెలిపారు.

ఫర్టిలైజర్ షాపులలో విత్తనాల తనిఖీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండల కేంద్రంలోని ఫర్టి లేజర్ షాపులలో మంగళవారం విత్తనాలను మండల వ్యవసాయ అధికారి జావేద్ తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా సీడ్ లైసెన్సు గల షాపులో మాత్రమే విత్తనాలు తీసుకోవాలని, సీడ్ లైసెన్స్ కంపెనీ విత్తనాలను మాత్రమే కోనుగోలు చేయాలన్నారు. మీకు ఇచ్చే బిల్లులో ఆ విత్తన కంపెనీ ప్యాకెట్‌కు సంబంధించిన లాట్ నెంబర్ మిగతా వివరాలు అన్నీ కూడా రాసేటట్లు సరి చూసుకోవాలన్నారు. బిల్లు లేకుండా ఎవరు కూడా విత్తనాలని కొనవద్దని, ఒకవేళ అలా ఎవరైనా అమ్మినట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. కొన్న బిల్లు పంట అమ్మేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. విత్తనాలు తీసుకున్న తర్వాత ఆ విత్తనాలను మొక్క కట్టి మొలక శాతం చూసుకున్న తర్వాత మాత్రమే నారు పోసుకోవాలని రైతులకు తెలియజేశారు.

ఐకేపీ కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని తొండ గ్రామపరిధిలోని ఐకేపీ కేంద్రాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి నరసింహరావు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రత్యేకంగా సన్నరకం ధాన్యాన్ని కాంటా వేయాలని, సన్న రకం ధాన్యానికి ప్రత్యేక లేబుల్ అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, సీసీ ఇద్దయ్య పాల్గొన్నారు.

అంకిత భావంతో 'మీసేవ'లు పనిచేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లా స్థాయిలో మీసేవలు అంకిత భావంతో పనిచేయాలని ఈడీఎం గఫూర్ అహమ్మద్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీసేవలో కొత్త సర్వీస్‌లు వాటి ప్రాధాన్యతపై అపరెటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేటర్లు పలు సూచనలు చేశారు. ప్రతి మీసేవ కేంద్రంలో ఆధార్ యుసియల్ ఏర్పాటు చేయాలని ఇయెస్‌డీ (మీసేవ)కి నివేదిక పంపనున్నమన్నారు. అలాగే సదరం అన్నిరకాల సేవలతో పాటు ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రకల్చర్ వంటి సేవలను మీసేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపుతమన్నారు.ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు శ్రీకాంత్, రాజు, వీరబాబు, ప్రవీణ్, గోనె సాగర్, నరేష్ కరుణాకర్ అంజయ్య, సురేష్, మధు, జగదీష్ అనిత, ఉమాదేవి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో మంచిఫలితాలు సాధించాలి

● కలెక్టర్ ఎం.హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



పదో తరగతి పబ్లిక్‌పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు మంచిఫలితాలు సాధించేలా చూడాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ ప్రత్యేక అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2025 లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించే రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు.దీనికోసం ు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.ప్రతిరోజు ఒక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శిస్తానని తెలిపారు.అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీ నిర్వహించబడే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు పాఠశాలల్లో నిర్వహించబడే వివిధ కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరాజయ్య విద్యార్థులు,ఉపాధ్యాయుల్లో ఒత్తిడిని నివారించడం కొరకు వ్యక్తిత్వ వికాసం, ప్రాణాయామంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.ప్రశాంత్‌రెడ్డి, డీసీఈబీ సెక్రెటరీ పాండునాయక్, సహాయ పరీక్షల కమిషనర్ కే రఘురాంరెడ్డి సమగ్ర శిక్షా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, పి.లింగారెడ్డి, శ్రీహరి అయ్యంగార్, రాధ, నరహరి, మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న, అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కర్ల యాదయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ఆలేరు మండలం కొలనుపాక ,రాఘవపురం, ప్రభుత్వ పాఠశాలలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగు బెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఉపాధ్యాయ సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,మోడల్‌స్కూల్స్, కేజీబీవీ, గురుకులపాఠశాలలో పలు ఉపాధ్యాయుల సమస్యలను, పాఠశాలల సమస్యల్ని శాసనమండలిలో ప్రస్తావించి, పరిష్కరింపజేశారని,రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20 శాతం, యూనివర్సిటీలకు ప్రత్యేకంగా వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. నర్సిరెడ్డిని ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిపిస్తే, మరింత ఉధృతంగా పనిచేస్తారన్నారు.అనంతరం ఆ సంఘం సభ్యత్వ నమోదును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వై. వెంకట్, పరమేశ్వర్, సయ్యద్ ,సిద్దేశ్వర్,శ్రీనివాస్ కుమార స్వామి,శంకరయ్య,టీపీఆర్పీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయండి

● వ్యవస్థాపక చైర్మెన్ అయిత రాములు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాకేంద్రంలో నీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ మండల పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ దేవాలయ వ్యవస్థాపక చైర్మెన్ అయిత రాములు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ మండల పూజ మహోత్సవ ఆహ్వాన పత్రికను అయిత రాములు ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 16వ తేదీ నుండి డిసెంబర్ 27 వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో మహా సుదర్శన హోమంతో ప్రారంభమై, నిత్యపూజలు, గణపతిహోమం, ఉదయాస్తమానం పూజలు మహా లింగార్చన సహస్ర కలశాల 1246 స్థాప పూజలు డి. కృష్ణ కుమార్ శర్మ, నిరాకార సాహూ, రాజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.డిసెంబర్ 20న పల్లివేట ఉత్సవం డిసెంబర్ 21న పంబా అరార్ట్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భువనగిరి పట్టణ హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం నుండి భువనగిరి పెద్దచెరువు వరకు పంబ అరటు మహోత్సవం ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు, అఖండ నవాభిషేకములు అన్న ప్రసాద వితరణ జరుపబడునట్లు తెలిపారు.అయ్యప్ప స్వాములు,భక్తులు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూనెవెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ ఘనాని, మాజీ చైర్మెన్ మంచాల ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్, పి.సోమన్న పాల్గొన్నారు.

అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బంజారా ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రజాభిప్రాయం సేకరణ సమయంలో అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయమై అభిప్రాయ సేకరణ జరుగుతున్న సమయంలో ప్రజలు వారి అభిప్రాయాన్ని చెప్పలే తప్పా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,పొల్యూషన్ అధికారులు, తహసీల్దార్,ఇతర ఉన్నతాధికారులపై దాడి ఎలా చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను అభిప్రాయ సేకరణ సమయంలో స్పష్టంగా చెప్తే సరిపోయేది అని దాంతో పార్మ కంపెనీ ఏర్పాటు నిలిచిపోతుందని ఎవరో చెప్పారని అధికారులపై దాడులు చేసి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

హోటల్ గదిలో మహిళ హత్యా

నవతెలంగాణ -కేతెపల్లి

హోటల్ గది లో మహిళను హత్య చేసిన ఘటన మంగళవారం మండలంలోని ఇంపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న పల్లె రుచులు హోటల్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవూర మండలం తెప్పలపాడు గ్రామానికి చెందిన పెద్దమళ్ళ కోటేశ్వరావు అలియాస్ బన్నీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం గ్రామానికి చెందిన గంగాధర ఝాన్సీ వారు ఇరువురు పల్లె రుచులు హోటల్లో గత 20 రోజులుగా భార్యాభర్తలమని చెప్పుకుంటూ పనిచేస్తున్నారు. కోటేశ్వరరావు అలియాస్ బన్నీ ఝాన్సీ పై అనుమానంతో గొడవపడి హత్య చేశాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ఏరియాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శివ తేజ తెలిపారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ -నిడమనూరు

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని తుమ్మడం గ్రామంలో చేపట్టిన సమగ్ర సర్వే పనితీరును పరిశీలించి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న సూపర్ వైజర్ శ్రీనివాస్‌ను హెచ్చరించారు. ప్రతి ఒక్క ఎన్యూమరేటర్‌కి మినిమం175 కుటుంబాలను కేటాయించి గడువు లోపు నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సామాగ్ర సర్వే చేపట్టే సమయంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా నివేదికలను పూర్తి సమాచారం తో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు వచ్చే సందేహాలను అనుమానాలను నివృత్తి చేసి సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. ఆమె వెంట స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి ,తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట రమణ ,రావుల గోవింద్, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-మునగాల



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు తెలిపారు. మంగళవారం బరాఖత్ గూడెంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. నిర్వాహకులు ఎఫ్ఏ క్యూబ్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరలు పొందాలన్నారు. అనంతరం గ్రామంలోని సోషియో ఎకనామిక్ సర్వే కూడా పరిశీలిం చారు. ఆయన వెంట కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఏవో బుంగా రాజు, ఆర్ఐ నారపరాజు రామారావు, మునగాల పిఎసిఎస్ సీఈఓ రాజుల బసవయ్య పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అడ్డుకోవాలి :ఎస్పీ



నవ తెలంగాణ- దామరచర్ల

పకడ్బందీగా విధులు నిర్వర్తిస్తూ ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అడ్డుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చెప్పారు. మండలంలోని వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం చెక్ పోస్ట్ ను మంగళవారం పరిశీలించి , రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సీజన్ ఆంధ్రప్రదేశ్ తోపాటు ఇతర రాష్ట్ర ల నుండి ధాన్యం విక్రయించేందుకు తెలంగాణ లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. చెక్ పోస్ట్ వద్ద ఉన్న సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు.ప్రతి లారీని పూర్తిగా తనిఖీ చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం లారీలు తెలంగాణలోకి అనుమతించవద్దని చెప్పారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు , వాడపల్లి ఎస్ఐ హరి కృష్ణ, ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు.

పత్తి కొనుగోలు పై నిబంధనలు ఎత్తివేయాలి : సీపీఐ

నవతెలంగాణ-మర్రిగూడ



సీసీఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు ఎత్తివేసి పత్తి కొనుగోలు చేపట్టాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సరైనది కాదని పేర్కొన్నారు.రైతులు తెచ్చిన పత్తిని పక్కకు పెట్టి సీసీఐ అధికారులు యాజమాన్యంతో కుమ్మక్కై దళారుల పత్తిని త్వరగా కొంటున్నారని,తద్వారా రైతులు సీసీఐ కేంద్రాల వద్ద రోజుల తరబడి కొనుగోలు కోసం వేచి చూడవలసిన వస్తుందని అన్నారు.అంతేకాకుండా ఒక సీసీఐ కేంద్రంలో రోజుకు 1200 క్వింటాళ్ల వరకే కొనుగోలు చేయాలనే నిబంధనలు కొట్టివేయాలన్నారు.మండలంలో మూడు సీసీఐ కేంద్రాలున్న కొనుగోలులో జాప్యం జరుగుతుందని తెలిపారు.పండించిన పంటకు కొనుగోలు సమస్యలు ఎదుర్కొంటూ,మరోవైపు పంటలకు పెట్టుబడి భారం,కూలీల ఖర్చులు పెరిగి నేడు రైతుల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ - నాంపల్లి



తేమ శాతంతో సంబంధం లేకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రకటించిన మద్దతు ధర ప్రకారం వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కుప్పలను పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని, అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే తేమా శాతం చూడకుండా కొనుగోలు చేసుకోవాలని, రైస్ మిల్లర్లతో మాట్లాడి త్వరగా లారీలు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శిల నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) నార్కట్ పల్లి మండల మహాసభ



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 14న ఎల్లారెడ్డిగూడెం వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే సీపీఐ(ఎం) నార్కట్‌పల్లి మండల 8వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ ఆఫీసులో కరపత్రాలను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు ,మండల కార్యదర్శి చెరుకు పెద్దులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు . లేనియెడల ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, దండు రవి,దండు శ్రీను, ఎల్లయ్య ,లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్-వరంగల్ నేషనల్ హైవేపై రాస్తారోకో



- భారీగా ట్రాఫిక్‌జామ్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో డివైడర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్-వరంగల్ నేషనల్ హైవేపై గ్రామస్తులు రాస్తారోకోకు దిగారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డుపై డివైడర్లు ఏర్పాటు చేయడంతో గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు రావడంలేదని, తద్వారా గ్రామం నుండి మరో ప్రాంతాలకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ కావడంతో పోలీసులు వచ్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.

19 న రంగస్థలం పురస్కార తృతీయ వార్షిక నాటకోత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఈనెల 19వ తేదీన మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ నందు కలిగిన వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో క్రీ .శే .పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార తృతీయ నాటకోత్సవాలు- 2024 నిర్వహించ బడునని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ కార్యక్రమం 19 తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంబమైతుందని పేర్కొన్నారు.. ముందుగా స్వర్గీయ ధరావత్ శివరాం నాయక్ నాటక కళాకారుడి సంతాప సభ జరుపబడుతుందని. ప్రారంభకులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ భాస్కరరావు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు వ్యవహరిస్తారని చెప్పారు. కార్యక్రమం ప్రారంభం అనంతరం బ్రహ్మరథం అనే నాటకాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాటకానంతరం మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు , మిర్యాలగూడ ప్రముఖ జ్యోతిష్య, నాటక కళాకారులు పి లక్ష్మీనారాయణ శర్మ, శ్రీ వెంకటేశ్వర నాటక మండలి జాన్ పహాడ్ అధ్యక్షులు ఎస్కే ముస్తఫా, గుడుగుంట్ల పాలెం బుర్రకథ నాటక మండలి అధ్యక్షులు దొంతకాని వెంకటేశ్వర్లుకు సన్మానం చేయడం జరుగుతుందని వివరించారు. నాటకాలపై అవగాహన ఉన్న వాళ్ళందరూ హాజరుకావాలని కోరారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి: ఎస్ఐ

నవతెలంగాణ-మునగాల



ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టే సమయంలో రైతులు మరింత జాగ్రత్తలు పాటించాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. వరి కోతల సమయంలో పచ్చి ధాన్యాన్ని రైతులు రహదారుల వెంట ఆరపో స్తున్నారని ఆ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం వుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కాటాలు వేసి ధాన్యం బస్తాలు రోడ్డుపై నిలువ చేయటం వలన వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారని చెప్పారు. రైతులు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

చెరువుల్లోకి చేప పిల్లలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని పలు గ్రామాల చెరువులో చేరుకున్న చేప పిల్లలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాల,మేడిపల్లిలో గ్రామంలో ప్రభుత్వ అందజేసిన చేప పిల్లలను చెరువులలో వదిలేశారు.మేడిపల్లి గ్రామ చెరువులకు 56000, మర్యాల చెరువుకు 40000 చేప పిల్లను వదిలేసినట్టు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం,అగ్రికల్చర్ ఏఈఓ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రామానుజారెడ్డి, మేడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారి గణేష్, మర్యాల శాఖ అధ్యక్షులు ప్యారారం రాములు, కార్యదర్శి తత్తర అశోక్, బుంగపట్ల రాజయ్య, తత్తరి సత్యనారాయణ బుంగపట్ల హరికృష్ణ, మంద వెంకటేశం, ప్యారార మల్లేశం, యార సత్యనారాయణ, బుంగపట్ల గోపికృష్ణ గువ్వ కిష్టయ్య, అంజనేయులు మత్స్యకారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT COURT, AT: L.B.NAGAR
O.P.NO.10 OF 2023

BETWEEN:
Smt.Ambpth Lachimi and others ...PETITIONERS
AND
Gogula Krishhnaiah and others ...RESPONDENTS

NOTICE

To
Gogula Krishnaiah, S/o.Kondaiah Age 47 Yrs, Occ: Driver of Crime Vehilce, R/o.4-32, Chepur Villagee, Nalgonda Dist ...Respondent No.1

Please take notice that the above said petitioners have filed the above case for the death of son in a road accident against the respondents. Before the above said court the said case is coming for Respondent No.1 appearance on 18-11-2024

Hence your hereby informed to appear before the above said court on 18-11-2024 at about 10-30 A.M in person or through your counsel failing which the matter will be decided in your absence according to law.

(By order of the court)
K.SADANANDAM
Advocate
R/o.16-11-418/3/2, Moosarambagh, Dilsukhnagar, Hyderabad-36
Cell No. 9848504133

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట వారి సమక్షమున
ఎస్.ఓ.పి.నెం. 4 ఆఫ్ 2024

1) ఓరుగంటి గీతమ్మ భర్త: లేట్ మోహన్ రావు వయస్సు: 72 సం॥లు, నివాసము: నాగులపాటి అన్నారం గ్రామము,పెన్‌పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా.
2) పారేపల్లి గృహలక్ష్మి భర్త : గురువయ్య వయస్సు : 68 సం॥లు, నివాసము : కరక్కాయలగూడెం,హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా.
3) సోమా సత్యనారాయణ తండ్రి :శంకరయ్య వయస్సు : 63 సం॥లు, నివాసము : బురహాన్‌పురం, ఖమ్మం పట్టణము & జిల్లా.

మరియు

1) మేనేజర్, సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సూర్యాపేట బ్రాంచి
2) మేనేజర్, భారత జీవిత భీమా సంస్థ, సూర్యాపేట బ్రాంచి
3) ఎవరికి సంబందించితే వారికి

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా! సూర్యాపేట పట్టణ వాస్తవ్యులైన కీ॥శే॥ సోమా నర్సయ్య తండ్రి లేట్ శంకరయ్య గారు ది.07.04.2024 న పరమపదించియుండిరి వారి సతీమణియైన కీ॥శే॥ సోమా చంద్రకళ గారు లోగానే అనగా తేది. 07.02.2024 న పరమపదించియుండిరి.ఈ దంపతులకు సంతానము లేదు. పిటీషనర్లు సదరు సోమా నర్సయ్య గారి సహోదరిలు,సహోదరులు కీ॥శే॥ సోమా నర్సయ్య గారి జీవిత కాలంలో పైన తెల్పిన బ్యాంకులో కొంత నగదు ఎఫ్.డి.ఆర్. మరియు జీవిత భీమా సంస్థలో జీవిత భీమా పాలసీని పొందియున్నారు. కీ॥శే॥ సోమా నర్సయ్య గారికి మొదటి శ్రేణి వారసులు ఎవరూ లేనందున, రెండవ శ్రేణి వారసులైన పిటీషనర్లు, సోమా నర్సయ్య గారి మరణానంతరం, వారి స్థిర, చరాస్తులను పొందుటకు చట్ట ప్రకారం అర్హత కలిగియున్నామని, వేరే ఇతరులు ఎవరు అర్హత గల వారసులు లేరని, మమ్ములను సోమా నరసయ్య గారి రెండవ శ్రేణి వారసులుగా గుర్తించి, వారి స్థిర [illegible]

(కోర్టు వారి అనుమతితో)
బి.వేణుగోపాల్ రావు
మీలా రమేష్
పిటిషనర్ల తరపు న్యాయవాదులు
సూర్యాపేట.
సెల్: 9989024782, 9848361598.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri Nelapati Malakondaiah, S/o.Nagesh, R/o. Adluru Village of Shaligouraram Mandal, Nalgonda District** is proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If any body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

South Part vacant place to an extent of 107.92 Sq.yards equivalent to 90.23 Sq.Meters in Sy.No. 186/Ee1 of Nakrekal Revenue village situated at Nakrekal Municipality and Mandal, Nalgonda District and bounded by:-
North: Plot of Boddu Ganesh
South: Plot of Sankoju Rambabu
East: Plot of Sankoju Shankaraiah
West: 20 Feet Way

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Sri Gunda Naresh, S/o.Somaiah, R/o. Manaikunta Village of Addaguduru Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-87 to an extent of 233 Sq.Yards equivalent to 194.818.67 Sq.Meters having RCC plinth area 2016 Sft in Sy.No.588/Ru, situated at Manaikunta Grampanchayat, Singaram (P) Veldevi Village, Adda guduru Mandal, Yadadri Bhuvanagiri District and bounded by:-
North: House of Uppala Yellaiah
South: House of Uppala Venkanna
East: Road
West: Road

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
A.S.NO. 85 OF 2024

BETWEEN:
Dheeravath Ganesh and another ....Appellants
AND
The Tahsildsar, Bommalaramaram Mandal and others ....Respondents

NOTICE

To,
TO WHOMSOEVER IT MAY CONCERNED

That the above case is posted on 20-11-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 20-11-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G.SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT NALGONDA
E.P.No.08 OF 2024

BETWEEN
Thirugudu Saidulu ....Decree Holder
AND
Pasunuri Jagadeesh ....Judgment Debtor

NOTICE TO JUDGMENT DEBTOR

To,
Pasunuri Jagadeesh S/o. Muralidhar Rao, Age: 65 Years, Occ: Rtd. Employee, R/o.Plot No. 81,Alivelumanga Colony, Panagal Colony, Nalgonda Town.

Take notice that the Decree Holder filed above E.P against Judgment Debtor and the case is posted to Dt. 26.11.2024 for your appearance. You should appear before the said Hon'ble Court personally or through your Advocate. If you fail to appear on the above said date by 10-30 A.M, the Judgment Debtor will be set exparte and decided the case in your absence.

//BY ORDER OF THE COURT//
P.SHYAM SUNDER,
M.NARSIMHA
ADVOCATES,
H.NO: 6-7-54,SHIVAJI NAGAR,NALGONDA.
DATE:07.11.2024.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT : BHONGIR
O.S.No.242 OF 2024

Between:
Mohammad Thar Baig & Others ....Plaintiff
AND
The M.R.O. Bibinagar & Others
All Concerned

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా Late Mohammad Sandani Baig (Vi) Jiyapally (M) Bibinagar, Yadadri Bhongir Dist [illegible] భువనగిరి ప్రిన్సిపల్ [illegible] కోర్టులో [illegible] కేసు నెం. 242 ఆఫ్ 2024 [illegible] తేది:04.12.2024 [illegible]

కావలి మల్లేశం
అడ్వకేట్,భువనగిరి.

దస్తావేజు పోయినది

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా [illegible]

జి. వెంకటరెడ్డి
న్యాయవాది,మిర్యాలగూడ,
నల్గొండ జిల్లా.
సెల్: 9866566516.
తేది:12.11.2024
స్థలం: మిర్యాలగూడ.

శ్రీయుత గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ కోదాడ నందు
I.P.No.32/2024

మధ్య:
మహమ్మద్ మగ్బుల్ ...పిటిషనర్/వాది
మరియు
బిక్కుమళ్ళ నాగ హనుమంతరావు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
1. బిక్కుమళ్ళ నాగ హనుమంతరావు, తండ్రి: నాగరాజు, వయస్సు: 58 సం॥లు, వృతి: వ్యాపారం.
2. బిక్కుమళ్ళ అనూరాధ, భర్త: నాగ హనుమంత రావు, తండ్రి: నాగరాజు, వయస్సు: 50 సం॥లు,వృతి: వ్యాపారం.

ఇరువురి నివాసం Ho.No.12-142/6/5B, శ్రీమన్నారాయన కాలనీ,బ్లాక్ No.12,కోదాడ టౌన్, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాది మీమీద పైన తెలిపిన కోర్ట్ నందు దావా వేసి ఉన్నారు. అట్టి దావా లో ప్రతివాదులు అయిన మీకు పలుమార్లు ప్రాసెస్ చెల్లించినప్పటికి మీకు నోటీసులు ముట్టటం లేదు. కావున శ్రీ కోర్ట్ వారి అనుమతి తో నోటీసులు తమీలు చేయుటకు పత్రిక ముఖముగా తెలియజే యునది ఏమనగా పైన తెలిపిన దావా తేదీ 13-12-2024 నాడు వాయిదా కలదు. అట్టి వాయిదా రోజున ఉదయం గం. 10-30 నిముశములకు మీరు స్వయముగా కానీ, మీ తరపు ఏజెంటు గాని, మీ తరపు అడ్వకేటే గాని పైన తెలిపిన కోర్ట్ నందు హాజరుఐ మీ అక్షేపణ తెలియజేయ గలరు. లేనిచో మీకు వ్యతిరేకముగా కోర్ట్ వారు తీర్పు ఇచ్చుదురు కావున తెలియజేయుట మైనది.

(శ్రీ కోర్ట్ వారి అనుమతితో)
ఎస్‌కె.రంజాన్ బాష
ఎండి.రియాజ్ అహమ్మద్ షరీఫ్
బి.రవీందర్
అడ్వకేట్స్,కోదాడ.
సూర్యాపేట జిల్లా,తెలంగాణ స్టేట్.
సెల్:9392522229.

కోదాడ
తేది:12-11-2024.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT NAKREKAL
O.S.NO. 182 OF 2024

Between:-
Rodda Kaseem ...Plaintiff
And
1.Thahasildar Kethepally
2.To whom so it may concern ...Defendants

To,
Whom so it may concern

The above named plaintiff filed above suit for declaration of legal heir of Rodda Laxmamma D/o Gopaiah and same is posted on 28-11-2024 for appearance. If any body having any objection, are directed to appear before the Hon'ble court on 28-11-2024 at 10-30 am.

//By order of Hon'ble court//
SUDINI SRINIVAS REDDY,
B.Com,LL.B.,
ADVOCATE,NAKREKAL.
CELL: 9849652057.

లింక్ డాక్యుమెంట్ పోయినది

[illegible]

పోట్లూరి రవీందర్ తండ్రి: నరేష్
ఇం.నెం.3-124,గ్రామ & మం॥ చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి జిల్లా.
సెల్: 9440331023.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎట్: సూర్యాపేట సమక్షములో
O.S.NO. 9/2022

బిట్వీన్:
మండల్‌రెడ్డి కుశలవరెడ్డి ...వాది
మరియు
మండల్‌రెడ్డి నాగార్జున్ రెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు

[illegible]

నూకల సుదర్శన్‌రెడ్డి అడ్వకేట్
ఇం.నెం. 5/11/8 [illegible], సూర్యాపేట-508213, నల్గొండ (జిల్లా),సెల్:9848398224.
తేది:13-11-2024
సూర్యాపేట.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: AT: DEVARAKONDA
O.S.No. 390 of 2024

Between:
Smt. Charaka Yadamma @ Varalaxmi & others ..Plaintiffs
And
The Tahsildar, Devarakonda Mandal & others ..Defendants

To,
All concerned

Take notice that the plaintiffs filed the above suit for declaration as legal heirs of the deceased Charaka Narasimha who died intestate on 13-3-2023 in respect of the schedule property. The above suit is posted to 06-12-2024. If any person having any objection in respect of the claim made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the Plot No.38, in Sy.No.94/A admeasuring 103.33 Sq. Yards situated at Chennaram village, Devarakonda Mandal, Nalgonda District is bounded by:-
NORTH : Hyderabad-Kondamallepalli P.W.D. Road
SOUTH : 25-0 feet wide Internal Road,EAST : Plot No.39
WEST : Plot No.37

// BY ORDER OF THE COURT //
GUSHA RANI
Advocate,
O/o.Flat No.G-8, CSR Estates, Plot No.42, HUDA Complex, Saroornagar, R.R.District - 35
Counsel for the Plaintiffs

చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలోని కిష్టపురం గ్రామంలో మంగళవారం చేప పిల్లల పంపిణీని నిర్వహించినట్టు కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కిష్టపురం గ్రామములో 3 రకాల చేపలు బొచ్చెలు, రోహులు, బంగారు తీగ రకాలను చేపలను నదిలో వదిలామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి చింతలపాలెం మండలం అధ్యక్షులు చింతరాల రవీంద్ర, చింతలపాలెం పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల కాషాయ్య గుజ్జుల వెంకటరెడ్డి, దాదా బుడే, షేక్ జానీ, అది వెంకట్రావు, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎర్నేని బాబు



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం కలుగుతుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గల శివాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా ఎర్నేని బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీక అన్నారు. ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, వెంకట్ రత్నం బాబు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని మండల మాజీ ఎంపీపీ కూరం మనీ వెంకన్న అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు అలసత్వం వహించకుండా వెంటనే మిల్లులను ట్యాగింగ్ చేసి ధాన్యం కొనుగోలను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

క్రియాశీల సభ్యత్వ కార్యచరణ సమావేశము

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో మంగళవారం బీజేపీ మండలఅధ్యక్షుడు పూజారి కుమారస్వామిగౌడ్ అధ్యక్షతన కార్యాచరణ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చుయ్య హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మి శంకర్, అర్చన, రాజు, కంతిరవి, రాజు, కిషన్, వెంకటేష్, భాస్కర్, అమరేందర్, మహేందర్, సందీప్, స్వామి, శ్రీకాంత్, కృష్ణమూర్తి,సారయ్య, శ్రీనివాస్, పరుశరాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

108లో డ్రైవర్ నియామకానికి ఇంటర్వ్యూ

నవతెలంగాణ - నిడమనూరు

జిల్లాలో 108లో పనిచేయుటకు డ్రైవర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు 108 సంస్థ జిల్లా మేనేజర్ ఎల్లవుల మధుమంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 జిల్లా కేంద్రం లోని 108కార్యాలయం లో అర్హులైన వారికి ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు ఇంటర్వ్యూ చేయనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ అయ్యి 25నుండి ఏండ్ల వయసు కలిగి ఎల్ఎంవి బ్యాడ్జి కలిగి ఉండాలని తెలిపారు.

మానవత్వం చాటుకున్న - హాలియా లైట్ మోటార్ వెహికల్స్ యూనియన్

నవతెలంగాణ-హాలియా

హాలియా మున్సిపాలిటీకి చెందిన గుర్కా బహదుర్ ముకుందాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికీ హాలియా లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ , ఒనర్స్ యూనియన్ సభ్యుల సహకారంతో రూ.25,300 ఆర్థిక సహాయం చేసి, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాధవరం నరేందర్ రావు, బొంగరాల యేసురాజు, మైనంపాటి సంతోష్ రెడ్డి, తౌకల శివ, మధు నాయుడు, పెరిక సురేష్, అశోక్ చారి, శోభన్, నరేష్, కోటి,రాజు, యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మూత్రవిసర్జన చేయకూడదు

చండూరు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ

నవతెలంగాణ - చండూరు

మున్సిపాలిటీ పరిధీలో బహిరంగ మూత్రవిసర్జన చేయకూడదని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో ఎవరు కూడా మల ,మూత్రవిసర్జన చేయకుడదని, చేసినచో రూ.500 జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

కుటుంబ వివరాలతో సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కుటుంబసభ్యుల వివరాలతో ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రామాంజరెడ్డి మంగళవారం తెలిపారు.మండలం మర్యాల గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేటర్లు సర్వే వివరాలు నమోదు చేస్తారని, ప్రజలు తమ కుటుంబ సభ్యుల ఆధార్,రేషన్ కార్డు,భూమి ఉంటే పట్టా వివరాల అందించాలని సూచించారు.

ఇద్దరు ఉద్యోగుల తొలగింపు

- మరో ఉద్యోగిపై విచారణకు ఆదేశాలు
- సూపర్‌వైజర్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లేఖ

నవతెలంగాణ-భువనగిరి

అక్టోబర్ 14వ తేదిన భువనగిరి బాలసదన్‌లో జరిగిన లైంగిక వేధింపుల ఘటనలో విధుల నిర్వహణపై నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలో ఇద్దరు ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ హనుమంతరావు ఉత్వర్వులను జారీ చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి నర్సింహారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వుల ప్రతులను ఉద్యోగులు బాలల పరిరక్షణాధికారి పి.సైదులు, బాలసదన్ పర్యవేక్షణాధికారి లలితకు అందజేశారు. జిల్లాకేంద్రంలోని బాలసదన్‌లో గత నెల 14న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగి వెంకట్‌రెడ్డి ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు బాలల పరిరక్షణాధికారికి ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనకు సంబంధించి స్వచ్ఛంధ సంస్థలు అధికారుల దృష్టికి తీసుకు రావడంతో సంబంధిత అధికారులు విచారణ జరిపి అలస్యంగా 20న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫోక్సో కేసు నమోదు రిమాండ్‌కు పంపించారు. ఈ విషయమై కలెక్టర్ విచారణ జరిపించి ఉద్యోగుల తప్పిదాన్ని గుర్తించి ఇరువురిని విధులనుంచి తొలగించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ ఉద్యోగి పీవోఐసీ అలివేలు పాత్రపై మరోసారి విచారించాలని ఆర్డీవో కృష్ణారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే బాల సదనం సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ రెగ్యులర్ మహాలక్ష్మిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంఓఎమ శాఖు కలెక్టర్ లేఖ వ్రాసారు. కాగా విధులపై నిర్లక్ష్యం చేసిన ఉద్యోగులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటాన్ని స్వాగతిస్తున్నామని మాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు కొడారి వెంకటేష్, నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలల రక్షణ, సంరక్షణలో అధికారులు నిర్లక్ష్య ధోరణికి ఈ చర్య గుణపాఠం కావాలన్నారు.



బీజేపీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి

నవతెలంగాణ-చండూరు

బీజేపీ పార్టీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి అని యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు,రమణగోని శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదు 15వరకు పూర్తి చేసి 15, 16, 17 తేదీలలో అన్ని బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలను పూర్తి చేసిన సందర్భంగా మున్సిపల్ అధ్యక్షున్ని వంద సభ్యత్వాలు చేసిన నాయకులను అభినందించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సభ్యత్వ ప్రముఖ్ భూతరాజు శ్రీహరి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు సామ వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు చెనగాని శేఖర్, కటకం నరేష్, కారింగు విజయ్, చిట్టిప్రోలు వెంకటేశం, మంచుకొండ సాగర్, మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్, ఇరిగి కుమార్, రామిశెట్టి, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తహసీల్దార్ సరిత అన్నారు. నడిగూడెం మండల పరిధిలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న టెన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను మంగళవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. అనంతరం పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ మధు నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, ప్రిన్సిపాల్ ఝాన్సీ, పద్మ, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కొత్త పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ రూ.10వేల ఆర్థికసాయాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశ్వర్లు ద్వారా పెంటయ్య కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందడి గోపాల్‌రెడ్డి, కోలుకులపెల్లి అంజయ్య, మిర్యాల వెంకన్న, మేకల నరేష్, మంటి మల్లేష్, బండారు దుర్గయ్య, బంగరుగాళ్ల దాని, మంటి స్వామి, రాధారపు మహేష్, విక్కీ సాయి, పబ్బు మంచెందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్ చోరీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో నక్క చిన్న రుక్కయ్య బావి దగ్గర ఉన్న మూడు చిన్న ట్రాన్స్ఫార్మర్(బుడ్ల) లు ఉండగా దాంట్లో రెండింటిని పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును గుర్తుతెలియని దొంగలు సోమవారం రాత్రి చోరీ చేశారు. పది రోజుల క్రితం కోనేటి యాదయ్యకు చెందిన నాలుగు మేకలను గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు.వరుస దొంగతనాలు జరుగుతుండడంతో గ్రామంలోని ప్రజలు రైతులు వృత్తిదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గట్టి నిఘా పెంచి దొంగతనాల అరికట్టాలను ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని శారాజీపేట, గొలనుకొండ గ్రామాలలో 33కేవీఫీడర్ పరిధిలో మరమ్మతుపనుల కారణంగా ఈనెల 13న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆలేరు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.



14న మూసీ కార్తీక దీపోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని సుమారు పద్నాలుగు గ్రామాలకు జీవనాధారమైన మూసీ నది (ముచ్కుంద నది) కాలుష్య పొరలను అధిగమించి అలనాటి పూర్వ వైభవాన్ని సంప్రదాయాన్ని సంతరించుకోవాలని కోరుతూ మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈనెల 14న మూసీ నది కార్తీక దీపోత్సవాన్ని (దినోత్సవం) వైభోపేతంగా నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త వేముల సైదులు మంగళవారం పేర్కొన్నారు.రాష్ట్రంలోనే మొదటి ప్రయత్నం మా గ్రామం నుండే పునాది రాయిగా చరిత్రలో నిలిచేలా మూసీ నది యే మా జీవన విధానం అంటూ ఈ కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. మనమందరం కలిసి కట్టుగా పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రకృతిని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైంటిస్ట్ ఎస్.సాయి భాస్కర్‌రెడ్డి, జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు, గ్రీన్ హార్ట్ ఆఫ్ ఇండియా దుశ్చేర్ల సత్యనారాయణ, డాక్టర్ నవీన్ కుమార్, డి.ఉదయ్ కుమార్ హాజరు కానున్నారని తెలిపారు.